కర్నూలు । నంద్యాల
వార్త
9 ఆగస్టు . 2023 బుధవారం పేజీలు 4

# పొలంబడి రైతుల సాగులో నూతన ఒరవడి

## - పత్తి పంటలో పొలంబడి



**గడివేముల, ఆగస్టు08, ప్రభాతవార్త ;** మండలంలోని ఒడుంట్ల రైతు భరోసా కేంద్ర పరిధిలోని ఎల్.కె.తండా రైతు సుధాకర్ పొలంలో మంగళవారం పత్తి పంటలో పొలంబడి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు గ్రామ వ్యవసాయ బహుళ ప్రయోజన విస్తరణాధికారిణి వి.మాధవిలత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో సాగుచేసిన పత్తి పంటలో ఎంపిక చేసిన 30 మంది రైతులకు 14 వారాలపాటు క్షుణ ంగా శిక్షణ అందిస్తామన్నారు. ఈ 14 వారాల కాలంలో విత్తనం విత్తే సమయం మొదలుకొని విత్తనం చేతికొచ్చేంతవరకు చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలయు, సమగ్ర యాజమాన్య పద్ధతులు వాటి గురించి రైతులకు పూర్తిగా అవగాహన కల్పిస్తామన్నారు. అలాగే రసాయనిక ఎరువులు వాడకం తగ్గించి సేంద్రియ ఎరువుల వాడకంపై మొగ్గు చూపేలా రైతులకు అవగాహన కల్పిస్తామన్నారు. అంతిమంగా తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించి ఎక్కువ ఆదాయం పెంపొందించడమే పొలంబడి పథకం ప్రధాన ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు ఎంటీ లత, ఎల్1 కే ప్రభావతమ్మ, ఐసీఆర్‌పీ కె.సుధాకర్, గ్రామరైతులు పాల్గొన్నారు.

# శ్రీశైల జలాశయంలో నీటి లభ్యతను బట్టి..
# సాగునీటి కాల్వలకు నీటి విడుదల

**- సాగునీటి మండలి సమావేశంలో మంత్రులు, అంజాద్‌బాష, బుగ్గన, జయరాం**

**నంద్యాల, ఆగష్టు 8, ప్రభాతవార్త:** వర్షాలు అలస్యంగా రావడం శ్రీశైలం జలాశయంలో అనుకున్నంత నీటి పరిణాలు లేకపోవడంతో నీటిలభ్యతను బట్టి ఉమ్మడి జిల్లాలోని సాగునీటి కాల్వలకు నీటిని విడుదల చేస్తామని జిల్లా ఇంచార్జ్ మంత్రి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాష, రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్‌రెడ్డి, రాష్ట్ర కార్మికశాఖ మంత్రి గుమ్మనూరు జయారంలు పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వైయస్ఆర్ సెంటనరీ హాల్‌లో జిల్లాకలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ అధ్యక్షతన ఉమ్మడి జిల్లా నీటి పారుదల సలహా మండలి సమావేశం జరిగింది. సమావేశంలో ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ యర్రబోతుల పాపిరెడ్డి, కర్నూలు జిల్లా కలెక్టరు డా.జి.సృజన, నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాష, టీచర్ ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, పాణ్యం, నందికొట్కూరు, ఆళ్లగడ్డ, ఎమ్మెల్యేలు కాటసాని రాంభూపాల్‌రెడ్డి, తోగూరు ఆర్థర్, బిజేంద్రనాథ్‌రెడ్డి, జిల్లా వ్యవసాయ మండలి చైర్మన్లు వంగాల భరత్ కుమార్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, మున్సిపల్ చైర మ్మన్ మాబున్నిసా, ఏపీ ఇరిగేషన్ డెవలప్‌మెంట్‌కార్పొరేషన్ చైర్మన్ గిరిజా, మార్క్‌ఫెడ్ చైర్మన్‌పిపి నాగిరెడ్డి, డిఆర్వో పుల్లయ్య, జలవనరుల శాఖ ఎస్‌ఈలు శేఖర్‌రెడ్డి, వెంకటరమణ, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీశైల జలాశయంలో 863 అడుగుల నుంచి 854 అడుగల వరకు ఉన్న నీటిని పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ ద్వారా విడుదల చేసుకునేందుకు ..




# ప్రజా సంక్షేమంతో పాటు అభివృద్ధి - ఆర్థిక మంత్రి బుగ్గన

**పాదయాత్రలో ఇచ్చిన హామీలను నెరవేస్తూ,దేశం గర్వించదగ్గ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో ముందంజలో వుందని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన నరేంద్రనాథరెడ్డి అన్నారు. మండలంలో పారుమంచాల సమీపంలోని రూ.5 కోట్ల వ్యయంతో ఇసుగవాగు వంతెన నిర్మాణం పనులకు బుదవారం ఆయన శంకుస్థాపన చేశారు. ముందుగా మంత్రికి అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ టిటిడి ఈఓ ధర్మారెడ్డి ఒత్తిడి మేరకు ఇసుకవాగు బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. దీంతో గ్రామ ప్రజల ఏళ్ల నాటి నిరీక్షణ ఫలించిందన్నారు. వచ్చే యేడాది మార్చి నెల నాటికి బ్రిడ్జి నిర్మాణం పనులు పూర్తి చేసే విధంగా కాంట్రాక్టర్‌ను ఆదేశించడం జరిగిందన్నారు.**



**జూపాడుబంగ్లా, ఆగస్టు 8 ప్రభాతవార్త** భారత దేశం మొత్తం గర్వించదగ్గ అభివృద్ధి సంక్షేమం ఏపిలోనే జరిగిందని, ముఖ్యమంత్రి పాదయాత్రలో ప్రజలు కష్టాలు తెలుసుకుని వారికి ఇచ్చిన భరోసాను అధికారంలోకి రాగానే అమలు చేసిన ఘనత సిఎం జగన్‌కే దక్కిందన్నారు. కులం,మతం చూడకుండా అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మనిజీర్‌జిలాని సామున్, ఎంపి పోచా బ్రహ్మానందరెడ్డి, ఎంఎల్ఎ ఆర్థర్, టిటిడి ఈఓ ధర్మారెడ్డి, శ్రీనివాసరెడ్డి,ఎమ్మెల్సీ ఇసాక్ భాష,శాప్ చైర్మెన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి, ఆర్‌అండ్‌బి ఎస్ఈ నాగరాజు, ఆర్‌డిఓ దాస్, ఈఈ శ్రీధర్‌రెడ్డి, డిఈ సురేష్ బాబు, తహశీల్దార్ పుల్లయ్య యాదవ్, ఎంపిడిఓ సుబ్రమణ్య శర్మ, కాంట్రక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, జెడ్పీటీసీ జగదీశ్వర రెడ్డి, దేవాసాయం,శివానందరెడ్డి, వైఎస్ ఎంపిపి కృష్ణారెడ్డి, సర్పంచులు ప్రకాశం,బాలమద్దిలేట్టి, మాజీ ఎంపిపి మందడి వెంకట రమణారెడ్డి, మందడి కరుణాకరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో ..
# అలసత్వం వద్దు

**- శ్రీమఠం మేనేజర్ ఎస్‌కె శ్రీనివాసరావు**



**మంత్రాలయం, ఆగస్టు 8, ప్రభాతవార్త:** ఈ నెల 29వ తారీఖు నుండి ప్రారంభం కానున్న శ్రీ రాఘవేంద్రస్వామి 352వ ఆరాధనోత్సవాలలో పాల్గొనే భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో అధికారులు అలసత్వం ప్రదర్శించవద్దని శ్రీమఠం మేనేజర్ ఎస్‌కె శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం శ్రీమఠంలో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఉత్సవాలలో పాల్గొనేందుకు భక్తులు వివిధ రాష్ట్రాల నుండే కాక దేశ విదేశాల నుండి వేలసంఖ్యలో విచ్చేస్తారని తెలిపారు. భక్తులకు అవసరమయిన తాగునీరు, వసతి సౌకర్యం,పుణ్య స్నానాలు,వాహనాల పార్కింగ్, పరిమళ ప్రసాదం,ఉచిత అన్నదానం,ఉచిత వైద్య సదుపాయం తదితర సేవలను అందించాలన్నారు. కాబట్టి భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో అధికారులు ముందుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచారి, మేనేజర్ వెంకటేష్‌జోషి, ఎస్ఐ వేణుగోపాల్‌రాజు, డిటి రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో రైతు మృతి



**చాగలమర్రి, ఆగస్టు8, ప్రభాతవార్త:** మండలంలోని కొలుములపేటకు చెందిన రైతు బాలిరెడ్డి(55) గుండెపోటుతో మంగళవారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఆళ్లగడ్డ నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ భూమా కిషోర్‌రెడ్డి గ్రామానికి చేరుకుని బాలిరెడ్డి మృతదేహానికి పూలమాలవేసి నివాళుర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో హరిచంద్రారెడ్డి, రామనాథరెడ్డి తదితరులు ఉన్నారు.

# తహాశీల్దార్ కార్యాలయాన్ని.. తనికీ చేసిన కలెక్టర్



**జూపాడుబంగ్లా, ఆగస్టు 8 ప్రభాతవార్త** జూపాడుబంగ్లా మండల తహాశీల్ధార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామున్ మంగళవారం ఆకస్మికంగా తనిచేశారు. ఈ సందర్భంగా స్పందన దరఖాస్తులు, తపాల, జగనన్న చెబుదాం కార్యక్రమాలపై కలెక్టర్ ఆరా తీశారు. అదే విధంగా రీపీటెడ్ స్పందన అర్జీలు ఎందుకు వస్తున్నాయి,, అశోకరత్నం, శివచెన్నయ్యల సమస్యపై తహాశీల్ధార్‌ను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా రీసర్వేపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాటాల్డుతూ నిబద్ధతతో పనిచేయాలని, ప్రజలకు తగు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అదికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహాశీల్ధార్ పుల్లయ్య యాదవ్, రీ సర్వే డిప్యూటి తహాశీల్ధార్ నాగన్న ,చంద్రశేఖర్, ఆర్ఐశ్రీరంగారెడ్డి,పాల్గొన్నారు.

# ఫ్యాన్‌కు ఉరివేసుకొని.. విద్యార్థి ఆత్మహత్య

**నంద్యాల క్రైం, ఆగష్టు 8, ప్రభాతవార్త:** పట్టణంలోని బైటిపేటకుచెందిన మనోహార్ (14)అనే యువకుడు ఇంట్లోనే ఫ్యాన్‌కు ఉరివేసకొని ఆత్మహత్య చేసుకున్నట్లు వన్‌టౌన్ పోలీసులు తెలిపారు. యువకుడు పట్టణంలో ఓ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడు. మంగళవారం తల్లిదండ్రులు ఇంట్లో లేని సమయంలో ఆత్మహత్య చేసుకోగా బయట నుంచి వచ్చిన కుటుంబ సభ్యులు చూడగా కుమారుడు ఫ్యాన్‌కు ఉరివేసుకొని వేలాడుతున్న దృశ్యాన్ని చూసి బోరున విలపించారు. అంతకు ముందే మృతిచెందారని పోలీసులు తెలిపారు. కడుపునొప్పి తాళలేక ఆత్మహత్యకు పాల్పడ్డారా అన్న విషయాన్నిపోలీస్ కోణంలో తెలియాల్సి ఉంది. తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొనిదర్యాప్తు చేస్తున్నారు.

# గాలి ఎమ్మెల్యే క్షమాపణ చెప్పకపోతే.. క్రిమినల్ పరువునష్టం కేసు వేస్తాం

## - టీజీ భరత్



**కర్నూలు న్యూసిటి, ఆగష్టు 8, ప్రభాతవార్త:** ఎగ్జిబిషన్ ద్వారా మున్సిపాలిటికి వచ్చే ఆదాయం ఇన్ని రోజులు తమ కర్నూలు ఎగ్జిబిషన్ సొసైటి జేబులోకి వెళ్లాయన్న ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ వ్యాఖ్యాలను కర్నూలు టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్, కర్నూలు ఎగ్జిబిషన్ సొసైటి అధ్యక్షుడు టిజి భరత్ ఖండించారు. సొసైటి సభ్యులతో కలిసి కిడ్స్ వరల్డ్‌లో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ కర్నూలు ఎగ్జిబిషన్‌సొసైటిని నిజాయితీగా నడుపుతూ కర్నూలు ప్రజలకు వినోదాన్ని అందించే తనపై తన తండ్రి టిజి వెంకటేష్‌పై అర్థం లేని అరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. తమ సొసైటిపై అన్యాయమైన అరోపణలు చేస్తున్నారని ఆయనచేసిన ఆరోపణలపై సిబిఐతో కానీ, సిఐడితో కానీ, సిట్టింగ్ జడ్జితో కానీ ఎలాంటి విచారణకైనా తాము సిద్ధమని విచారణకు పిలిస్తే తమ దగ్గర ఉన్న రికార్డులను వారికి అందజేస్తామన్నారు. తమపై చేసిన అరోపణలు నిరూపిస్తే రాజకీయాలను వదిలేస్తానని టిజి భరత్ అన్నారు. సొసైటిపై అసత్య అరోపణలు చేసిన ఆయన 24 గంటల్లో క్షమాపణ చెప్పాలని లేదంటే ఆయనపై క్రిమినల్ పరువునష్టం కేసు వేస్తానన్నారు. తమ సొసైటి ఎక్స్‌అఫిషియో చైర్మన్‌గా జిల్లా కలెక్టరు, ఈసి మెంబర్లుగా జిల్లా ఎస్పీ, మున్సిపల్ కమిషనరు, డిప్యూటి కమిషనరు ఇండస్ట్రీస్ జిఎం, అగ్రికల్చర్ జేడిలతో పాటు వైసీపీకి చెందిన అహమ్మద్ అలీఖాన్, మార్కెట్‌యార్డు చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి ఇంకా ఎంతో మంది ఉన్నారని తెలిపారు. ఆయనచేసిన అరోపణల వల్ల జిల్లా కలెక్టరును అవమానించినట్లుందన్నారు. ప్రజలకు వినోదాన్ని అందించే ఎగ్జిబిషన్ వేలం ద్వారా నిర్వహించకుండా సంవత్సరంలో మూడు నెలలు తమ సొసైటి ద్వారా నిర్వహించుకునే వీలు కల్పించాలని తాము అధికారులకు విన్నవిస్తే ఈయన అర్థం లేని అరోపణలు చేశారన్నారు. ఈయన ఎమ్మెల్యే అయ్యాక ఏవో పనులు చేశానంటూన్నారని అంతకు ముందు ఆయన ఏమి ప్రజాసేవా చేశారన్నారు. గాలిలో గెలిచారని ఆయన దగ్గర ఉన్న ఇద్దరు మొగుడుల్లో ఒక మొగుడు ఓ మీడియాక ఇచ్చిన ఇంటర్వూలో అన్నారన్నారు. అందుకే ఆయనకు గాలి ఎమ్మెల్యే అని బిరుదు వచ్చేసిందన్నారు. కార్యక్రమంలో సొసైటి ట్రెజరర్ స్కంద కుమార్, జాయింట్ సెక్రెటరీ ప్రశాంత్‌బాబు, ఈసి మెంబర్ నిర్మల్‌కుమార్, సభ్యులు ప్రకాష్‌రెడ్డి, పత్తి ఓబులయ్య, గోపి క్రిష్ణారెడ్డి, ముర్తుజాలు పాల్గొన్నారు.

# రైతు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**తుగ్గలి, ఆగస్టు 8, ప్రభాతవార్త** మండల పరిధిలోని కడమకుంట్ల గ్రామానికి చెందిన రామచంద్ర(33)అనే రైతు అప్పుల భాద తాళలేక రైలుకింద పడి ఆత్మహత్య చేసుకోవడంతో ఆ రైతు కుటుంబాన్ని మంగళవారం ఎమ్మెల్యే శ్రీదేవమ్మ పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అప్పుల భాదతో ఎవ్వరు ఆత్మహత్యలకు పాల్పడవద్దని కోరారు. కడమకుంట్ల గ్రామంలో ఆత్మహత్య చేసుకున్న రైతు కురువ రామచంద్ర కుటుంబానికి తాము అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు ప్రభుత్వం నుండి ఆర్థిక సాయం త్వరగా అందేవిధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసిపి నాయకులు అమర్‌నాథ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సునీత, మాజీ ఎంపిటిసి రామాంజనేయులు, ఎంపిటిసి మెంబర్ ఆవుల ఆదిలక్ష్మి, ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్, వైసిపి నాయకులు హుస్సేనాపురం కమల్‌భాష, సత్తార్, హుస్సేన్ పీరా, పంచాయతీ కార్యదర్శి గోపాల్, విఆర్ఓ కిరణ్, సచివాలయ వ్యవసాయ కార్యదర్శి మనోజ్ఞ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి అంటే గుంతల రోడ్లా అంటూ సెల్ఫితో ప్రశ్నించిన బుడ్డా

**- స్థానిక ఎమ్మెల్యేకు సెల్ఫిద్వారా సవాల్ విసిరిన మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి**

**బండిఆత్మకూరు, ఆగష్టు 8, ప్రభాతవార్త:** శ్రీశైలం నియోజకవర్గంలో ఎటుచూసిన గుంతలరోడ్లు అని సంక్షేమం అభివృద్ధి అంటే గుంతల రోడ్లా అని మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి వైసీపీ ప్రభుత్వాన్ని విమర్శించారు. మండలంలోని పలు గ్రామాల్లో గుంతల రోడ్లను పరిశీలించారు. ప్రముఖపుణ్యక్షేత్రం ఓంకారంకు వెళ్లె రోడ్డు, బండిఆత్మకూరు నుండి యర్రగుంట్లకు వెళ్లెరోడ్డు, ఈర్నపాడు నుండి శింగవరంకు వెళ్లెరహదారులను పరిశీలించి సెల్ఫీ ఛాలెంజ్ ద్వారా వైసీపీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. స్థానిక నేతలతో కలిసి మండలంలో పర్యటించారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల నుండి గుంతల రోడ్లుతో ప్రజలు, వాహనదారులు ఇబ్బంది పడుతున్నారని రోడ్లపై ప్రమాదం జరుగుతున్నప్పటికి గత నాలుగు సంవత్సరాల నుండి వైసీపీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని చిన్నపాటి వర్షానికే రోడ్లు చెరువులను తలపిస్తున్నాయని ఏ గ్రామంలో చూసిన పాడైన రోడ్లతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. టిడిపి ప్రభుత్వం హయాంలో బండిఆత్మకూరు నుండి ఓంకారం పుణ్యక్షేత్రానికి వెళ్లె రోడ్డుకు 17 కోట్లతో పనులు మంజూరు చేశామని 25 శాతం పనులు టిడిపి హాయంలో జరిగాయని వైసీపీ పార్టీ అధికారంలోకి వచ్చాక బండిఆత్మకూరు నుండి ఓకారం పుణ్యక్షేత్రానికి వెళ్లె డబుల్‌రోడ్డు పనులు నిలిపివేశారన్నారు. రోడ్డు వేసే కాంట్రాక్టర్‌ను బెదరించి కాంట్రాక్టు తన వారికి ఇప్పించారని నాలుగు సంవత్సరాలు అవుతున్నా ఎలాంటి పనులు జరగలేదని ఎమ్మెల్యేపై మండిపడ్డారు. గత నాలుగుసంవత్సరాల నుండి శిల్పా చక్రపాణిరెడ్డి నియోజకవర్గంలో నీవు ఏమి అభివృద్ధి చేశావో నీ మేనిఫెస్టోలో ఏమి అమలు చేశావో దమ్ము ఉంటే చెప్పు మేం చర్చకు సిద ం అని సవాల్ విసిరారు. సంక్షేమం అభివృద్ధి తమ రెండు కళ్లు అని చెప్పడమే తప్పా ఏమిచేయలేని నిస్సాహస్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. జగనన్న కాలనీల్లో కనీస సౌకర్యాలు కల్పించలదేని లబ్దిదారులు మాజీ ఎమ్మెల్యే బుడ్డా ముందు లబ్దిదారులు అవేదన చెందారు. ఈకార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు నందిపాటి నరసింహారెడ్డి, లాయర్ క్రిష్ణారెడ్డి, బోధనం మల్లీశ్వర్‌రెడ్డి, పిట్టం రామకృష్ణారెడ్డి, మనోహర్ చౌదరి, లింగాపురం బాబు, బైరెడ్డి సుబ్బారెడ్డి, చెన్నారెడ్డి, మురళీధర్‌రెడ్డి, రాఘవరెడ్డి, ఏ కోడూరు సుబ్బారెడ్డి, తాటికొండ బుగ్గరాముడు, వెంగళ్‌రెడ్డి పేట శ్రీనివాసులు, వెంకటరామయ్య, రామసుబ్బయ్య, డిష్ రామలింగం, నాగేశ్వర్‌రెడ్డి, ఉపసర్పంచ్ లింగారెడ్డి, జాకీర్‌ఖాన్, గురుస్వామి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాసిరకం ఇసుకతో నిలిచేనా..!

**మద్దికెర, ఆగస్టు 8, ప్రభాతవార్త** ఈ ప్రభుత్వ హయాంలో పోలవరం ప్రాజెక్టు నుండి పిల్ల కాలువ వరకు నాణ్యతతో కూడిన నిర్మాణాలు చేపట్టాలని సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అధికారులను కాంట్రాక్టులు ఆదేశిస్తే మాకు తెలుసులే అన్నట్లుగా కాంట్రాక్టర్లు నాసిరకంగా నిర్మాణాలు చేపడుతున్నారు. మద్దికెర మండల కేంద్రంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలకు కాంపౌండ్ వాల్ కొరకు ప్రభుత్వం రూ.25లక్షల గ్రాంట్ మంజూరు చేస్తే నాసిరకంగా నిర్మాణాలు చేపడుతున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కాంపౌండ్ వాల్ నిలవాలంటే నాణ్యతతో కూడిన ఇసుకను వాడితేనే అంతంతమాత్రాన భద్రత ఉంటుందని బేసింగ్‌లోనే పిల్లర్లకు ఇలాంటి నాసిరక ఇసుకను వాడితే ఎంతమాత్రం కాంపౌండ్‌వాల్ భద్రంగా ఉంటుందో ఇట్టే అర్థమవుతుందన్నారు. కావున జిల్లా సంబంధిత అధికారులు స్పందించి ఇలాంటి నాసిరకం ఇసుకను వాడకుండ చూడాల్సిన భాద్యత ఎంతైనా ఉంది.



# దాడులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటాం

**- వలగొండ గ్రామాన్ని సందర్శించిన ఎస్‌సి కమీషన్ చైర్మన్**

**ఆస్పరి, ఆగస్టు 8, ప్రభాతవార్త :** వలగొండ గ్రామంలో మొహరం వేడుకల్లో దాడులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామని ఏపి ఎస్‌సి కమీషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని వలగొండ గ్రామాన్ని ఎస్‌సి కమీషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ సందర్శించారు. ఈ సందర్బంగా దళిత కాలనీలో పర్యటించిన ఆయన భాదిత కుటుంబాలను పరామర్శించి ఘటన వివరాలు తెలుసుకున్నారు. దాడిలో పగిలిపోయిన దళితుల ఇంటి తలుపులు, మోటార్ సైకిళ్లను పరిశీలించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొందిమడుగుల టిఎం రమేష్ మాదిగ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ ఈ కాలంలో మనమంతా మనుషులమేనని మానవత్వంతో ఆత్మగౌరవంతో బ్రతకాలన్నారు. రాజ్యాంగంలో అందరికీ సమానమైన హక్కులే ఉన్నాయని అందరు కూడా చట్టాన్ని గౌరవించాలన్నారు. దళితులు ఒంటరి కాదని వారికి అండగా రాష్ట్ర ప్రభుత్వం, ఎస్‌సి కమీషన్ ఉందన్నారు. ఇలాంటి దాడులు పునరావృతం కాకుండ పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. దళితులపై దాడులకు పాల్పడిన వారే పిటిషన్లు ఇచ్చి కౌంటర్ కేసులు పెడుతుంటే పోలీసు అధికారులు కేసులు ఎలా నమోదు చేస్తారని ప్రశ్నించారు. కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తే తనకున్న విస్తృత అధికారాలు ఉపయోగించి పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటానన్నారు. పార్టీలకు అతీతంగా వర్గాలకు, మతాలకు తావు లేకుండ కేసులుండాలన్నారు. గ్రామంలో రెండు వర్గాల మధ్య విభేదాల కారణాలతో కొన్ని సంఘటనలు జరిగాయని గ్రామంలో పుట్టి పెరిగిన వాళ్లందరు కూడ ఐక్యమత్యంతో కలిసి మెలసి ఉండాలన్నారు. రెండు వర్గాల పెద్దలతో పీస్ కమిటీ ఏర్పాటు చేసుకుని పరిష్కరించుకోవాలని గ్రామ ప్రజలందరు కలిసి ఉన్నప్పుడే గ్రామం అభివృద్ధి జరుగుతుందన్నారు. అనంతరం పత్తికొండ డిఎస్‌పి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ అందరు సోదరభావంతో కలిసిమెలసి ఉండాలని ఐక్యతతో ఆదర్శ గ్రామంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు సువర్ణరాజు, ఆలూరు సిఐ వెంకటేష్, సోషల్ వెల్ఫేర్ ఏఎస్‌డబ్ల్యూఓ బాబు, ఎస్ఐలు వరప్రసాద్, రమేష్‌బాబు, రెవెన్యూ, పోలీసు, సోషల్ వెల్ఫేర్ అధికారులు, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# నెహ్రూనగర్ సర్పంచ్ భర్త తిక్కస్వామి మృతి



- కన్నీరు మున్నీరయిన కుటుంబసభ్యులు
- గ్రామంలో అలుముకున్న విషాదం
- అధికారులు నాయకులు సంతాపం

పగిడ్యాల,ఆగస్టు 8, ప్రభాతవార్త: పగిడ్యాల మండలం నెహ్రూనగర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కూరాకుల రాజేశ్వరి భర్త బిజెపి నాయకులు కూరాకుల తిక్కస్వామి (48) బ్రైన్‌స్ట్రోక్‌తో మృతి చెందారు. శనివారం రాత్రి బ్రైన్‌స్ట్రోక్‌కు గురికావడంతో చికిత్స నిమిత్తం కర్నూలు ప్రైవేట్ అసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ కోలుకోలేక సోమవారం రాత్రి మృతి చెందారు. సమాచారం తెలియడంతో కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరు కాగా, గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. తిక్కస్వామి భౌతికకాయాన్ని సోమవారం రాత్రి స్వగ్రామమైన నెహ్రూనగర్‌కు తరలించారు. మంగళవారం తిక్కస్వామి భార్య సర్పంచ్ కూరాకుల రాజేశ్వరి,కుమారుడు అఖల్,కూతురు వెంకటేశ్వరమ్మలను బిజెవైఎం ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి ఓదార్చి తామున్నామనీ బరోసా ఇచ్చారు. తిక్కస్వామి మృతి తీరని లోటని పలువురు తెలిపారు. మాజీ ఎంఎల్ఏ బైరెడ్డి రాజశేఖరెడ్డి, బిజెవైఎం రాష్ట్ర ప్రధానకార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి, మాజీ సర్పంచ్ కట్టుబడి శ్రీనివాసులు నాయుడు, మండల అభివృద్ధి అధికారి బివి.రమణ, మండల విస్తరణాధికారి బిఎల్.నాగేంద్రయ్య, పంచాయతీ కార్యదర్సులు వీరన్నయాదవ్, మల్లికార్జున, సచివాలయ సిబ్బంది,వార్డు సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు సందర్శించి పూలమాలలువేసి ఘనంగా నివాళ్ళుఅర్పించారు. కుటుంభసభ్యులకు సంతాపం తోటు ప్రగాఢసానుభూతి తెలిపారు. సర్పంచ్ కూరాకుల రాజేశ్వరి భర్త తిక్కస్వామికి చివరిసారిగా కుటుంబసభ్యులు,బందుమిత్రులు, గ్రామప్రజలు కన్నీటివీడ్కోలు పలికారు.



## పేకాట పాపారాయులు అరెస్టు

మద్దికెర,ఆగస్టు 8,ప్రభాతవార్త : మండల కేంద్రమైన మద్దికెరలో హంద్రీనీవా కాలువ సమీపాన 13మంది పేకాట పాపారాయుళ్లను అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు ఎస్ఐ మహమ్మద్ రిజ్వాన్ తెలిపారు. వారి వద్ద నుండి రూ.5060ల నగదు,పే కార్డ్స్ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. మండలంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారి సమాచారం పోలీసులకు తెలియజేయాలని అన్నారు.

## ధర్నాకు వెళ్ళి గుండెపోటుతో గ్రామ సేవకుడు మృతి



పెద్దకడబూరు,ఆగస్టు 8,ప్రభాతవార్త: మండల పరిధిలోని చిన్నతుంబళం గ్రామానికి చెందిన గ్రామ సేవకుడు(విఆర్ఏ) తెలుగు గోవిందు(55) ధర్నాకు వెళ్ళి గుండెపోటుతో మృతి చెందాడు.గ్రామస్తులు,కుటుంబసభ్యులు తెలిపిన వివరాల మేరకు విఆర్ఏల సమస్యలు పరిష్కరించాలని కలెక్టరేట్ వద్ద జరుగుతున్న ధర్నాకు పెద్దకడబూరు మండలం నుండి గోవిందు సోమవారం వెళ్ళారు.మంగళవారం ధర్నాలో ఉండగా ఛాతీనొప్పి రావడంతో బస్సులో సొంత గ్రామానికి బయలుదేరారు.కోడుమూరు సమీపంలో తీవ్ర అస్వస్థతకు గురికావడంతో వైద్యుల వద్దకు తీసుకెళ్ళగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.దీంతో మృతదేహాన్ని సొంత గ్రామమైన చిన్నతుంబళంకు తరలించారు.కర్నూలుకు వెళ్ళి వస్తానని చెప్పిన వ్యక్తి మృత్యువాత పడడంతో కుటుంబ సభ్యులు రోదిస్తున్న తీరు పలువురిని కంటతడి పెట్టించింది.కుటుంబానికి పెద్దదిక్కు కోల్పోయిన గోవిందు కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని గ్రామస్తులు తెలిపారు.

## ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా మండల విద్యాశాఖాధికారి సుభాన్ నియామకం

- 9వవార్డు ఉపఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లు సిద్ధం - రిటర్నింగ్ అధికారి

పగిడ్యాల, ఆగస్టు 8,ప్రభాతవార్త

పగిడ్యాల గ్రామపంచాయతీ పరిధిలోని 9వ వార్డుకు ఉపఎన్నిక రిటర్నింగ్ అధికారి (స్టేజ్-1)గా మండల విద్యాశాఖాధికారి పి.సుభాన్‌ను నియమించారు.9వ వార్డుసభ్యుడు గుంపుల ఈశ్వరయ్య రాజీనామ చేయడంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. ఉప ఎన్నికల రిటర్నింగ్ అధికారి సుభాన్ మంగళవారం మాట్లాడుతూ 8,9.10 తేదీలలో వార్డు సభ్యులుగా పోటీచేసే అభ్యర్థులు నామినేషన్ ఉంటుందన్నారు. 11,12,13,తేదీలలో నామినేషన్లను పరిశీలిస్తామనీ, 14వతేదీ నామినేషన్ల ఉపసం హరణ ఎన్నికల బరిలోనిలిచిన అభ్యర్థుల జాభితాప్రకటించి గుర్తులు కేటాయిస్తామన్నారు. 19వతేది ఉదయం 7గంటల నుండి మధ్యాహ్నం 1గంంట వరకు పోలింగ్ ఉంటుందనీ, 2గంటల నుండి కౌటింగ్‌ఉంటుందనా న్నరు. 19వతేదీన గెలుపొందిన అభ్యర్థిపేరు ప్రకటించి ఎన్నికకైన ద్రువపత్రం అంజేస్తామనీ ఎన్నికలరిటర్నింగ్ అధికారి పి.సుభాన్ తెలిపారు. గ్రామపంచాయతీ కార్యదర్శి ఉపేంద్రారెడ్డి పాల్గొ న్నారు.

## లేబర్ కార్యాలయం ఏర్పాటు చేయాలి



పత్తికొండ,ఆగస్టు 8,ప్రభాతవార్త : డివిజన్ కేంద్రమైన పత్తికొండ పట్టణంలో లేబర్ కార్యాలయం ఏర్పాటు చేయాలని ఏఐటియుసి జిల్లా డిప్యూటీ కార్యదర్శి ఎన్ క్రిష్ణయ్య,సిపిఐ మండల కార్యదర్శి డి రాజాసాహెబ్,ఏఐటియుసి తాలుక కార్యదర్శి రంగన్నలు అన్నారు. మంగళవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమం ఏఐటియుసి తాలుక అధ్యక్షులు జి నెట్టికంటయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్తికొండ సమీపంలో ఉన్న తుగ్గలి,మద్దికెర,ఆస్పరి,దేవనకొండ మండలాల ప్రజలు నిత్యం పనుల కోసం ప్రభుత్వ కార్యాలయాలకు వస్తూ తమ పనులు చేసుకుంటారని అయితే లేబర్ పనుల కోసం ఆలూరుకి వెళ్లాల్సి వస్తుందన్నారు. డివిజన్ కేంద్రంలో లేబర్ కార్యాలయం లేనందున సుదూర ప్రాంతమైన ఆలూరులో ఉన్న లేబర్ కార్యాలయంకు వెళ్లి పనులు చేసుకోవడానికి కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కావున పట్టణంలో లేబర్ కార్యాలయం ఏర్పాటు చేసి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి తాలుక డిప్యూటీ కార్యదర్శి గుండుభాష,ఏఐటియుసి తాలుక గౌరవ అధ్యక్షులు మాదన్న,తాలుక ఉపాధ్యక్షులు రాజప్ప,భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు షేక్షావలి,వీరేష్,ఉపాధ్యక్షులు రసూల్,రవి,జల్ల రంగన్న,సహాయ కార్యదర్శి మసాల రమేష్, రంగస్వామి,భూమా రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ స్కూల్ లోని ఎస్.ఎస్.సి.ఇంటర్ కోర్సులకు దరఖాస్తు చేసుకోండి



నందికొట్కూరు,ఆగష్టు 8,ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక దూర విద్యా విధానం ద్వారా పదవ తరగతి,ఇంటర్మీడియెట్ కోర్సులకు దరఖాస్తులు చేసుకోవచ్చునని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి.పార్వతి తెలిపారు. చదువుకు దూరమైన వారు,బడి మధ్యలో మానివేసిన వారు,ఎస్.ఎస్.సి.లో ఫెయిల్ అయిన వారు మరియు 10వ తరగతి చదవగల సామర్థ్యం కలిగి ఎటువంటి విద్యార్హతలు లేనప్పటికి ఆగష్టు 31,2023 నాటికి 14 సంవత్సరాలు నిండిన వారందరు 10వ తరగతికి దరఖాస్తులు చేసుకోవచ్చునని, అలాగే ఓపెన్ స్కూల్ ద్వారా ఎస్.ఎస్.సి.లో ఉత్తీర్ణులైన వారితో నియత పాఠశాలలో ఎస్.ఎస్.సి. పూర్తి చేసి వివిధ కారణాల వలన ఇంటర్మీడియెట్ చదవలేక పోయిన వారికి, కళాశాల చదువు మానేసిన వారికి, ఇంటర్ ఫెయిల్ అయిన వారి కొరకు సార్వత్రిక విద్యా విధానంలో ఇంటర్మీడియెట్ కోర్సు చదవ వచ్చునని ఆమె తెలిపారు. 10వ తరగతి పూర్తి చేసి ఆగష్టు 31,2023 నాఅటికి 15 సంవత్సరాలు నిండిన వారు అర్హులని తెలిపారు. ఈ సర్టిఫికెట్లకు ప్రభుత్వ గుర్తింపు ఉంటుందని అలాగే ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హత కలిగిస్తుందని ఆమె తెలిపారు.

## రిజర్వేషన్ వ్యవస్థకు తిలోదకాలిస్తున్న ప్రభుత్వాన్ని సాగనంపాలి

- సీనియర్ న్యాయవాది వీరన్ననాయుడు



ఆదోని,ఆగస్టు 8,ప్రభాతవార్త : రిజర్వేషన్ వ్యవస్థకు తిలోదకాలిస్తున్న ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలని సీనియర్ న్యాయవాది,బిసి,వాల్మీకి సంఘం నాయకులు వీరన్ననాయుడు,కోసిగి మాజీ జడ్పిటిసి అన్నారు. బార్ అసోసియేషన్ కార్యాలయంలో వారు మాట్లాడుతూ ఎస్సి,ఎస్టిలకు 0 మార్కులు వచ్చినా మెడికల్ సీట్లు వస్తున్నాయని ఐటీ వింగ్ కన్వీనర్ పెద్దిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి రిజర్వేషన్ల విషయంలో తప్పుడు ప్రచారాలు చేయడం సరికాదన్నారు. ఎస్సి,ఎస్టి,బిసిలకు రిజర్వేషన్లు ఎత్తివేయాలని పెద్దిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడడం మంచి పద్దతి కాదని వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు. ఇప్పటికైనా ఎస్సి,ఎస్టి,బిసిలు కళ్లు తెరవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది జె వెంకటేశ్వర్లు,ఎస్సి,ఎస్టి అడ్వకేట్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నెట్టికంటయ్య పాల్గొన్నారు.

## 20వ తేదీలోపు జగనన్న కాలనీలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి



దేవనకొండ,ఆగస్టు 8,ప్రభాతవార్త : మండల పరిధిలోని తెర్నేకల్ గ్రామంలో ఈ నెల 20వ తేదీన జగనన్న ఇళ్ల ప్రారంభోత్సవం సందర్బంగా కాలనీలో అన్ని ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని హౌసింగ్ పిడి వెంకట నారాయణ సంబంధిత అధికారులకు సూచించారు. మంగళవారం మండల పరిధిలోని తెర్నేకల్ గ్రామంలో సర్పంచ్ అరుణ్‌కుమార్ కలిసి వైఎస్సార్ జగనన్న కాలనీని పరిశీలించి లబ్దిదారులతో మాట్లాడారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ వెలుగు పొదుపులక్ష్మి గ్రూపు ద్వారా రూ.35వేలు అదనంగా రుణం ఇస్తామని తెలియజేశారు. అందరు అనుకున్న లక్ష్యంలోపు పనులు అన్నీ పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మొగతాల్ అరుణ్‌కుమార్,హౌసింగ్ ఈఈ ప్రభాకర్, ఏఈలు ఆదినారాయణ,అనిరుథ్,పంచాయతీ కార్యదర్శులు తలారి రాముడు, సునీత,వర్క్ ఇన్‌స్పెక్టర్స్ నాగరాజుగౌడ్,ఇంజనీరు అసిస్టెంట్లు గోపాల్,మల్లిక, వెలుగు ఏపిఎం రమేష్,సిసిలు నరసన్న పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్దే తమ లక్ష్యం

- సర్పంచ్ చలవాది రంగమ్మ



హొళగుంద,ఆగస్టు 8,ప్రభాతవార్త : గ్రామ అభివృద్దే తమ లక్ష్యమని మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ చలవాది రంగమ్మ,ఉపసర్పంచ్ మీనాక్షమ్మ,పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్‌లు అన్నారు. మంగళవారం పంచాయతీ కార్యాలయంలో సాధారణ సమావేశం సర్పంచ్,ఉపసర్పంచ్,వార్డు సభ్యులతో నిర్వహించారు.వారు మాట్లాడుతూ 15వ ఆర్థిక సంఘం నిధుల కింద రాష్ట్ర ప్రభుత్వం రూ.29లక్షలు హొళగుందకు విడుదల చేసినట్లు తెలిపారు. అలాగే రూ.29లక్షల్లో పాత విద్యుత్ బకాయిలు ఉండడంతో రూ.21లక్షలు కట్ అయినట్లు తెలిపారు. రూ.8లక్షల్లో సిసిరోడ్లు,డ్రైనేజీ పనులు చేసిన వార్డుమెంబర్లకు కొంత నగదును అందచేస్తామన్నారు. మొత్తం రూ.40లక్షలతో సిసిరోడ్లు,డ్రైనేజీ పనులు చేశారన్నారు. నిధులు మంజూరు కాగానే చెల్లిస్తామని వారు తెలిపారు. సిసిరోడ్లు,తాగునీటి పైప్‌లైన్,ఫిల్టర్ బెడ్‌ల కోసం కొంత నిధులు మిగిల్చినట్లు తెలిపారు. ఫిల్టర్ బెడ్ నుండి జిఎల్ఎస్ఆర్ ట్యాంకు వరకు 5ఇంచులతో కూడిన 1000పైపులతో నూతన పైప్‌లైన్ మరమత్తులు చేపడతామని తెలియజేశారు. అక్రమ కొళాయిలు ఉన్న వారు స్వచ్ఛంధంగా వచ్చి డబ్బులు చెల్లించి రశీదులు తీసుకెళ్లాలని పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్ తెలిపారు.వార్డుమెంబర్ అమీద్,సుభాన్,చిన్నమల్లయ్య,శంకరప్ప తదితరులు పాల్గొన్నారు.

## విత్తన పరీక్షల మీద నిపుణులతో శిక్షణ



పత్తికొండ,ఆగస్టు 8,ప్రభాతవార్త

విత్తన పరీక్షల మీద నిపుణులతో శిక్షణ కార్యక్రమాన్ని వ్యవసాయ విస్తరణ అధికారులు మంగళవారం ప్రారంభించారు. అందులో భాగంగా మొదటి రెండ్రోజులు విత్తన పరీక్షల మీద సంబంధిత నిపుణులతో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మిగనూరు విత్తన పరీక్ష కేంద్రం నుండి ఏడిఎ శైలకుమారి విత్తన,మొలక శాతం,తేమశాతం,స్వచ్ఛత తదితర అంశాలపై క్లుప్తంగా వివరించడం జరిగింది. ఈ శిక్షణలో నియోజకవర్గంలో 5 వ్యవసాయ అధికారులు,విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

## పత్తి పంటలో పొలం బడి



కొత్తపల్లి,ఆగష్టు 8,ప్రభాతవార్త:

మండల పరిధిలోని నందికుంట గ్రామంలో పత్తి పంటలో వ్యవసాయశాఖ అధికారులు పొలం బడి నిర్వహించారు. జిల్లా వనరుల కేంద్రం నుండి హాజరయిన వ్యవసాయశాఖ అధికారిణి కె.హేమలత, మండల ఏఓ కె.మహేష్ ఆధ్వర్యంలో పొలం బడిలో భాగంగా పర్యావరణ విశ్లేషణ చేసి బ్యాలెట్ బాక్స్ టెస్ట్ చేశారు. అనంతరం రైతులతో మాట్లాడుతు నీటి ముంపుకు గురి అయిన పత్తి పంటలో ఎకరానికి 30 కిలోల యూరియా, 25కిలోల పొటాష్ ఎరువులను వేయాలని, అంతర కృషిచేసిన తరువాత 19:19:19 లేదా 28.28.0.లీటర్ నీటికి 10గ్రాములు చొప్పున, అలాగే పత్తి పంటలో మెగ్నిషియం స్ఫేట్ లీటర్ నీటిని కలిపి పిచికారి చేయాలని తెలిపారు. మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు నివారణకు ఎకరానికి 80గ్రాములు ఇమామెక్టిన్ బెంజోయేట్ మందును పిచికారి చేయాలని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ అధికారి శివకృష్ణనాయక్, రైతులు పాల్గొన్నారు.

## వార్డు మెంబర్లకు నోటిఫికేషన్ విడుదల



పెద్దకడబూరు,ఆగస్టు 8,ప్రభాతవార్త: మండల పరిధిలోని కల్లుకుంట,గంగులపాడు గ్రామాల్లో ఖాళీగా ఉన్న వార్డులకు నోటిఫకేషన్ విడుదల చేసినట్లు ఎంపిడిఓ శ్రీనావాసరావు మంగళవారం విలేకరులకు తెలిపారు.గంగులపాడులో 5వ వార్డు,కల్లుకుంటలో 11వ వార్డుకు నోటిఫకేషన్ ఇవ్వడం జరిగిందని ఈనెల 10వ తారీఖు వరకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందన్నారు.19వ తారీఖున ఎన్నిక నిర్వహించి అదేరోజు ఓట్లు లెక్కించి గెలిచిన వారిపేర్లు వెల్లడిస్తామన్నారు.ఈ విషయాన్ని ఆయా రాజకీయ పార్టీలు గుర్తించుకోవాలన్నారు.

## ఉపాధ్యాయుల బదిలీలు సర్వసాధారణం



తుగ్గలి,ఆగస్టు 8,ప్రభాతవార్త

ఉపాధ్యాయుల బదిలీలు సర్వసాధారణమని ప్రధానోపాధ్యాయులు ఉపేంద్ర,సునీల్ రాజ్‌లు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉపేంద్ర ఆద్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సన్మాన కార్యక్రమంలో బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యాయుడు సునీల్‌రాజ్,వ్యాయామ ఉపాధ్యాయుడు వేణులతో పాటు మరింతమంది ఉపాధ్యాయులను పాఠశాల బృందం పూలమాల వేసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ కలిగి ఉపాధ్యాయులు భోదించే పాఠాలను శ్రద్ధగా విని మెరుగైన విద్యను అభ్యసించి ఉన్నత స్థితికి ఎదగాలని కోరారు. అలాగే పాఠశాలలోని విద్యార్థులతో వారు పొందిన అనుభూతిని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యాకమిటీ చైర్మన్ గుంతా రఘు,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## కలుగోట్లలో బండలాగుడు పోటీలు

వెల్దుర్తి,ఆగస్టు8,ప్రభాతవార్త : మండల పరిధిలోని కలుగోట్ల గ్రామంలో కౌడేపీర్ల పండుగ సందర్భంగా బండలాగుడు పోటీలను మంగళవారం నిర్వహించారు.ఈ పోటీలను చెరుకులపాడు కంగాటి శివారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై బండపైకి ఎక్కి ప్రారంభించారు.ఆయనకు గ్రామ వైకాపా నాయకులు రామాంజనేయులు,వెంకటేష్,తదితరులు పూలమాల వేసి స్వాగతం పలికారు.ఈ పోటీలకు దాదాపుగా 25 జతల ఎద్దులు బరిలో పాల్గొన్నాయి.మొదటిబహుమతి రూ.35వేలు (దాత గిత్తన్న రామాంజనేయులు,తోళ్ల నడిపి మద్దిలేటి,భూపనపాటి వెంకటేశ్వర్లు)రెండోబహుమతి రూ.30వేలు(దాత తలారి గోపాల్‌నాయుడు,వడ్డె కేశవయ్య),మూడోబహుమతి రూ.20వేలు(చాకలి జ్యోత్స్న,కురువ రామాంజనేయులు),నాలుగవ బహుమతి రూ.10వేలు,ఐదవబహుమతి రూ.5వేలు(దాతలు ప్రజల సహకారంతో )ఏర్పాటు చేశారు.గెలుపొందిన వృషభరాజులకు గ్రామపెద్దల చేతుల మీదుగా బహుమతులు అందించామన్నారు.



## శ్రీశైల జలాశయంలో నీటి లభ్యతను బట్టి.. సాగునీటి కాల్వలకు నీటి విడుదల

(మొదటి పేజీ తరువాయి ) : సభ్యులు ప్రతిపాదించిన అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఆల్మట్టి, నారాయణపూర్, జూరాల ప్రాజెక్టు నుండి వచ్చిన నీటి విలువల అధారంగా సాగునీటి కాల్వలకు నీటిని విడుదల చేయడం జరుగుతుందన్నారు. కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలోని మరమ్మత్తులకు గురైన చెరువులనుగుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను అదేశించారు. కుందూనదిలో కలుస్తున్నవ్యర్థాలు, రసాయనాల నివారణకు కమిటీ నివేదికను ప్రభుత్వానికి నివేదించామన్నారు. కుందూనదికి నీటిని విడుదల చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఎస్ఆర్‌బిసి కాల్వకు నీరు విడుదల చేస్తే కనీసం పంట పొలాలకు ఉపయోగపడుతుందని, మద్దిలేరు వాగుపై బ్రిడ్జినిర్మాణం చేపట్టెందుకు చర్యలు తీసుకోవాలని అధికారులు కోరారు. నందికోట్కూరు ఎమ్మెల్యే మాట్లాడుతూ శివపురం చెరువుకు మరమ్మత్తులుచేసినప్పటికి బిల్లులు రాలేదని గోరుకల్లు రిజర్వాయర్‌కు సంబంధించిన బిల్లులు ఇప్పటికి రాలేదని మంత్రికి ఫిర్యాదుచేశారు. సమావేశంలో అధికారులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య పరీక్షలు



బనగానపల్లె,ఆగస్టు8,ప్రభాతవార్త: మండల పరిధిలోని మీరాపురం సబ్ సెంటర్ నందు టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు శివశంకరుడు ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలకు ఆరోగ్యపరీక్షలు మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీలకు వచ్చేటటువంటి రక్తహీనత గురించి వివరించారు.అలాగే ఇతర కాలానుగుణంగా వచ్చే వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల పై అవగాహన కల్పించారు.ఇతరులకు రక్తపోటు,మధుమేహం,బీపీ మరియు రక్తపరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు.ఇదే విధంగా ప్రతి రోజు పీహెచ్‌సీ పరిధిలోని ప్రతి సచివాలయంలో ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమం జరుగుతుందని ప్రతిఒక్కరు కార్యక్రమంలో పాల్గొని కావాల్సినటువంటి మందులు,పరీక్షలు ఉచితంగా పొందవచ్చని ఆయన తెలిపారు.అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి గర్భిణీలకు సంపూర్ణ పోషణ కిట్లను అందించారు.ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ కుమారి,ఏఎన్ఎం విజయలక్ష్మి,టీబీ అధికారి నరసింహ,ఆశా కార్యకర్తలు,అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ఉపకారవేతనాలకు ఎంపిక



చాగలమర్రి,ఆగస్టు8,ప్రభాతవార్త: చాగలమర్రి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినిలు అమృతవర్షిణి,సమీరాలు జాతీయ ఉపకారవేతనాలకు(ఎన్ఎంఎంఎన్)ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు కోటయ్య మంగళవారం తెలిపారు. ఇటీవల జరిగిన ఉపకారవేతనాల పోటీ పరీక్షల్లో అర్హత సాధించి రూ.12వేలు ఉపకార వేతనానికి ఎంపికయ్యారన్నారు. ఎంపికైన విద్యార్థులకు 9వ తరగతి నుండి ఇంటర్ వరకు ఏటా రూ.12వేలు కేంద్రం అందిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శాస్త్రి,హరినాథరెడ్డి,రవీంద్రారెడ్డి,శ్రీనివాసులు,టీడీ దాదాపీర్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ సంకల్పం పై కళాజాతర



చాగలమర్రి,ఆగస్టు8,ప్రభాతవార్త: గ్రామాల్లో స్వచ్ఛత,పరిసరాల పరిశుభ్రత పై శివప్రసాద్ కళాజాతర బృందం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం కళాజాతర నిర్వహించారు.కళాజాతర బృందం సభ్యురాలు వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆటల పాటల ద్వారా అవగాహన కల్పించారు. తడిచెత్త, పొడిచెత్త,మనచుట్టు ఉండే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే రోగాలు దరిచేరవని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కోటయ్య,సచివాలయ కారయదర్శి మనోజ్,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## కండ్లకలకల పట్ల జాగ్రత్తలు వహించాలి

పత్తికొండ,ఆగస్టు8,ప్రభాతవార్త: ప్రస్తుతం పిల్లల నుండి పెద్దల వరకు వస్తున్న కండ్లకలకల పట్ల ప్రతిఒక్కరు జాగ్రత్తగా ఉండాలని హోమియోపతి వైద్యురాలు గౌసియాబేగం సూచించారు.మంగళవారం కస్తూర్బా గాంధీ పాఠశాలలో విద్యార్థినిలకు కండ్లకలకల పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కండ్లకలకలు ముందుగా జలుబుతో ప్రారంభమవుతుంది,కళ్లుఎర్రబడడం,కళ్లల్లో నుంచి నీరు రావడం,కళ్లల్లో మంటలు ఎక్కువగా ఉండడం లాంటి లక్షణాలు కనిపిస్తాయని ఆమె తెలిపారు.ఇవి వచ్చిన వెంటనే ఎవరు భయపడకుండా స్తానిక వైద్యశాలలో చూపించుకోవాలని ఆమె సూచించారు.అలాగే కండ్లకలకలు వచ్చినవారు ఇంట్లో వాడే వస్తువులను సపరేటుగా ఉంచుకోవాలన్నారు.ఇది ఒక వైరస్ లాంటిదని కావునా ఇతరులకు సోకకుండా దూరంగా ఉండాలని,కండ్లకలకలు వచ్చిన వారు వారం రోజులు చికిత్స తీసుకోవాలని ఆమె సూచించారు.అలాగే చుట్టుపక్కల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే దోమకాటు నుండి తప్పించుకోవచ్చన్నారు.భోజనానికి ముందు చేతులను శుభ్రంగా కడుక్కోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రిన్సిపాల్ సబినా,ఉపాధ్యాయురాలు స్వరూపరాణి,ఏఎన్ఎం,విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ఈనెల 14 అఖండ భారత సంకల్ప దివస్ అవగాహన సదస్సు

నంద్యాల విద్య, ఆగష్టు 8, ప్రభాతవార్తః

ఆగష్టు 14న అఖండ భారత సంకల్ప దివస్ అవగాహన సదుస్సును కర్నూలులోని టిజివి కళాక్షేత్రంలో నిర్వహిస్తున్నట్లు కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను మంగళవారం విడుదల చేసినట్లు విశ్వహిందూ పరిషత్ కర్నూలు అధ్యక్షులు టిసి మద్దిలేటి తెలిపారు. ఈఅవగాహన సదస్సుకు విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు నందిరెడ్డి సాయిరెడ్డి, ప్రధానవక్తగా విజయవాడ నుండి విశ్వహిందూ పరిషత్ ఆంధ్రప్రదేశ్ సంఘటన కార్యదర్శి జి శ్రీనివాసరెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. నగరంలోని ప్రముఖులు హిందూ ధార్మిక సంఘాలు, కుల సంఘాలు, అధ్యాత్మిక సేవా సంఘాలు ప్రతినిధులు అనేక సంఖ్యలో హాజరవుతున్నట్లు పేర్కొన్నారు.

## నేటి నుంచి అజాదికా అమృత్ మహోత్సవ వేడుకలు గ్రామాల్లో ..

నంద్యాల విద్య, ఆగష్టు 8, ప్రభాతవార్తః

రాష్ట్ర పంచాయితీరాజ్ గ్రామీణ అభివృద్ధిశాఖ అధికారులు ఇచ్చినఅదేశాల మేరకు ఆగష్టు 9 నుంచి 15వ తేది వరకు దేశవ్యాప్తంగా నా భూమి - నా దేశం నేల తల్లికి నమస్కారం - వీరులకు వందనం అనే అజాదికా అమృత్ మహోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు నంద్యాల ఎంపిడిఓ సుగుణ శ్రీ తెలిపారు. 9వ తేదిన బిళ్లలాపురం,పెద్దకొట్టాల,భీమవరం గ్రామాల్లో 10న చాబోలు, అయ్యలూరు, పాండురంగాపురం, చాపిరేవుల, పుసులూరు గ్రామాల్లో, 11న కానాల,మిట్నాల, గుంతనాల, బ్రహ్మణపల్లె, పోలూరు, మునగాల గ్రామాల్లో, 12న రాయమాల్పురం,పుల్లిమద్ది, కొత్తపల్లె గ్రామాల్లో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామిపథకంలో భాగంగా ఈ వేడుకలునిర్వహించేందుకు మార్గదర్శకాలు కేంద్ర ప్రభుత్వం జారీచేసింది. ఇందులో భాగంగా ప్రజల్లో దేశభక్తిని ప్రేరేపించడం, వారిని ఉత్తేజపరచడం, నేలతల్లికి నమస్కారం-వీరులకు వందనం కార్యక్రమంలో అన్ని మండల ప్రధాన కార్యాలయాల వద్ద అన్ని పట్టణప్రాంతాల్లో రాష్ట్రవ్యాప్తంగానిర్వహించాలని అదేశించారు. అయా తేదిల్లో అయా ప్రజాప్రతినిధులు, అధికారులు, తప్పక హాజరయి కార్యక్రమాన్నిజయప్రదంచేయాలని కోరారు.

## ఓబిసి ఛైర్మన్‌గా ఉడుముల రాజ్ కుమార్



**ఎమ్మిగనూరు, ఆగష్టు 08 ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఓబిసి ఛైర్మన్‌గా ఉడుముల రాజ్‌కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు కర్నూలు డిసిసి కార్యాలయంలో జిల్లా ఓబిసి ఛైర్మన్ ఖాసీంవలి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా డిసిసి అధ్యక్షులు సుధాకర్ బాబు నియామక పత్రాన్ని అందించారు. ఈ సంధర్బంగా ఉడుముల రాజ్ కుమార్ మాట్లాడుతూ తనను గుర్తించి ఎమ్మిగనూరు నియోజక వర్గం ఓబిసి ఛైర్మన్ పదవి ఇవ్వడం గర్వ కారణం అన్నారు. ఇదే స్ఫూర్తితో పని చేస్తానన్నారు. నియోజకవర్గం పరిధిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, రాహుల్ గాంధీని ప్రధాన మ ంత్రిని చేయడమే లక్ష్యమన్నారు. కాగా ఎమ్మిగనూరు పట్టణంలోని తిరుమల నగర్ కు చెందిన ఉడుముల రాజ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ ఓబిసి ఛైర్మన్‌గా ఎన్నిక కావడం పట్ల పట్టణ, గ్రామీణ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. పలువురు పూలమాలలు, శాలువాలతో సన్మానించి తమ అభిమానం చాటుకున్నారు.

## పోష్టాఫీసులో జాతీయ జెండాలు విక్రయాలు



**నందికొట్కూరు,ఆగష్టు 8,ప్రభాతవార్త:** ఈ నెల పంద్రాగస్టు పండుగ సంభరాలను పురస్కారించుకొని దేశ ప్రజలందరికి జాతీయ జెండాలను అంధించాలనే ఉద్దేశ్యంతో హార్ ఘర్ తిరంగా 2.0 పేరిట ఓ వినూత్న కార్యక్రమానికి భారత తపాల శాఖ శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా ప్రతి పోష్టాఫీసులో జాతీయ జెండాను విక్రయిస్తున్నట్లుగా నందికొట్కూరు పోష్టల్ ఇన్స్‌ఫెక్టర్ కె.రాఘవేంద్ర తెలిపారు. మంగళవారం ఆయన సమావేశంలో మాట్లాడుతు నందికొట్కూరు సబ్ డివిజన్ పరిధిలో గల ఆత్మకూరు, నందికొట్కూరు,గడివేముల,మిడుతూరు, వెలుగోడు మరియు ఇతర పోష్టాఫీసుల యందు కేవలం ప్రజలకు రూ.25లు చెల్లించి త్రివర్ణ పతాకాన్ని కొనుగోలు చేయవచ్చుననిఆయన తెలిపారు. ఈ నెల 9వ తేదీ నుంచి 14వ తేదీ వరకు త్రివర్ణ పతాకాలు అన్ని పోష్టాఫీసులలో అందుబాటులో ఉంటాయన్నారు.అదే విధంగా స్కూళ్ళు, కళాశాలలు మరియు ఇతరత్రా సంస్థలకు గంపగుత్తగా కావాలన్న సరఫరా చేయడం జరుగుతుందన్నారు.

## జహిరుద్దీన్ అలీఖాన్ మృతి జర్నలిజానికి తీరని లోటు

**కర్నూలు విద్య, ఆగష్టు 8, ప్రభాతవార్త:** ది సియాసత్ డైలీ మేనేజింగ్ ఎడిటర్ జహిరుద్దీన్ అలీఖాన్ మృతి పట్ల డాక్టర్ అబ్దుల్ హాక్ ఉర్దూ యూనివర్శిటి వైస్ ఛాన్సులర్ ప్రొఫెసర్ పి ఫజులుర్ రహిమాన్ ఈన సంతాపం తెలుపుతూ ఆయన మృతి ఉర్దూ జర్నలిజానికి తీరని లోటు అన్నారు. సోమవారం సాయంత్ర ప్రజాగాయకుడు అంతిమయాత్రలో పాల్గొంటుండగా జహిరుద్దిన్ గుండెపోటుతో మరణించడం పట్ల తీవ్ర దిగ్బ్రాంతి వ్యక్తం చేశారు. కోవిడ్-19 మహామ్మారి సమయం ఇతర సహాయ సమయాల్లోను సమాజానికి ఆయన చేసిన పరోపకారత్వాన్ని వెలకట్టలేనివన్నారు. తన 30 సంవత్సరాల జర్నలిజంలో ఆయన తన కలం ద్వారా సమాజంలోని అనేక సమాజిక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిస్కరించడంలో క్రియాశీలక పాత్ర పోషించారని అన్నారు. ఈయన మృతితో ఉర్దూ బాషా, ఉర్దూ జర్నలిజం మంచి వ్యక్తిత్వం గల మనిషిని కోల్పోయిందని విసి పేర్కొన్నారు.

## "తెదేపా తోనే రాష్ట్ర భవిష్యత్తు - బీసీ ఇందిరమ్మ"

**:- కల్వటాలలో భవిష్యత్తుకు గ్యారంటీ కి అపూర్వ స్పందన**



**కల్వటాల(కొలిమిగుండ్ల), ఆగష్టు 8, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్ర భవిష్యత్తుకు గ్యారంటీ లభిస్తుందని తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు, మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధనరెడ్డి సతీమణి బీసీ ఇందిరమ్మ పెర్కొన్నారు. మంగళవారం కొలిమిగుండ్ల మండలంలోని కల్వటాల గ్రామంలో 'భవిష్యత్తుకు గ్యారంటీ' కార్యక్రమంలో బాగంగా మహాశక్తి ప్రచార కార్యక్రమాన్ని బీసీ ఇందిరమ్మ అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కామిని సుమలత, కామిని క్రిష్ణరంగారెడ్డి, కామిని బాస్కరరెడ్డి తదితరుల ఆధ్వర్యంలో బీసీ ఇందిరమ్మకు అపూర్వ స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలోని ఇంటింటికీ తిరిగి తెలుగుదేశం పార్టీ ప్రకటించిన మినీ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. ప్రచార కార్యక్రమానికి ప్రజల నుండి అపూర్వ స్పందన లభించినట్లు బీసీ ఇందిరమ్మ తెలిపారు. వైసీపీ పాలనలో రాష్ట్రం అప్పుల కుప్పగా మారి, తీవ్రంగా నష్టపోయిందని, తిరిగి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్ర ప్రజల భవిష్యత్తు బాగుపడుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మూలే రామేశ్వరరెడ్డి, కోటపాడు శివరామిరెడ్డి, గ్రామ నాయకులు మునగాల ప్రతాపరెడ్డి, చంద్రశేఖరరెడ్డి, గుర్విరెడ్డి, కామిని కాంతమ్మ, లక్ష్మీనరసమ్మ పెద్ద ఎత్తున తెదేపా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆగిపోయిన కర్ణాటక బస్సు సర్వీసులు

**:- పట్టించుకోని పాలకులు,అధికారులు**



**హొళగుంద,ఆగస్టు 8,ప్రభాతవార్త** ఆంధ్ర-కర్ణాటక సరిహద్దు మండల మైన హొళగుంద మండలా నికి కర్ణాటక ఆర్టీసి బస్సు సర్వీసుల రాకపోకలు గత మూడురోజుల నుండి నిలిచిపోయాయి. దీంతో ఆం ధ్రా నుండి కర్ణాటకకు,కర్ణాటక నుండి ఆంధ్రాకు వచ్చే ప్రయాణికులు,విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కర్నూలుకు 130కి.మీల దూరంలో ఉన్న హొళగుందకు,హొళగుంద నుండి కర్ణాటకలోని బళ్లారి,శిరుగుప్పకు నిత్యం పదుల సంఖ్యలో వ్యాపారులు, విద్యార్థులు,ప్రయాణికులు తదితరులు తమ పనుల కోసం బళ్లారి,శిరుగుప్పలకు హొళగుంద నుండి వెళుతున్నారు. గత మూడురోజుల నుండి కర్ణాటక ఆర్టీసి బస్సులను మాటసూగూరు వరకు మాత్రమే రాకపోకలు కొనసాగుతున్నాయి. కాగా మాటసూగూరు నుండి హొళగుందకు ప్రధాన రహదారి మోకాల్లోతు గుంతలు పడి అద్వాన్నస్థితికి చేరడంతో ఈ మార్గంలో బస్సులు నడపాలంటే ప్లేట్లు,టైర్లు,మెయిన్‌టేనెన్స్ ఎక్కువవుతుందని డిపో మేనేజర్ లక్ష్మణ్ తెలిపారు. గత 6నెలల క్రితం కూడా పరిస్థితి ఇలాగే ఉండేదని అయితే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో కర్ణాటక బస్సులు హొళగుంద వరకు కొనసాగించారన్నారు. మార్లమడికి నుండి హొళగుంద వరకు ప్రత్యామ్నాయంగా రహదారి పనులు చేపడితే తప్ప కర్ణాటక ఆర్టీసి బస్సులు హొళగుందకు రాకపోకలు కొనసాగుతాయని పలువురు ప్రయాణికులు వ్యాఖ్యానిస్తున్నారు. బస్సులు మూడురోజులుగా నిలిచిపోవడంతో హొళగుంద వాసులు కర్ణాటకలోని బళ్లారి,శిరుగుప్ప ఆసుపత్రులకు వెళ్లాలంటే సిరిగేరి క్రాస్,మాటసూగూరు వద్ద దిగి వేరే బస్సులు ఎక్కి పోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే తమకు వ్యయప్రయాసాలు ఎక్కువయ్యాయని ప్రయాణికులు వాపోయారు. ఆంధ్రా ప్రయాణికులు,విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని కర్ణాటక ఆర్టీసి అధికారులు బస్సులను హొళగుందకు రాకపోకలు కొనసాగించాలని వారు కోరారు. హొళగుంద నుండి మార్లమడికి వరకు రోడ్డు సరిగా లేనందున కర్ణాటక బస్సు సర్వీసులు నిలిపివేశామని బళ్లారి కెప ఆర్టీసి డిపో మేనేజర్ లక్ష్మణ్ తెలిపారు. అలాగే కనీసం గ్రావెల్ వేయించి గుంతలు పూడిస్తే బస్సు సర్వీసులు పునరుద్దరిస్తామని ఆయన తెలిపారు.

## ఫీజులు ఇవ్వకుండా నాలుగు సంవత్సరాలుగా విద్యార్థులను హింస్తున్నారు

**కర్నూలు విద్య, ఆగష్టు 8, ప్రభాతవార్త:** ఫీజులు ఇవ్వకుండా నాలుగు సంవత్సరాలుగా విద్యార్థులను హింసిస్తున్నారని టిఎన్ఎస్ఎఫ్ కర్నూలు పార్లమెంటు జనరల్ సెక్రెటరీ బొగ్గుల ప్రవీణ్ పేర్కొన్నారు. బటన్ నొక్కి అమ్మఒడి నిధులు తల్లుల ఖాతాలో జమచేశానని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చెబుతున్న మాటలు ఒట్టి బూటకం, ఒక్కొక్క విద్యార్థికి రూ.6 వేలు, 9 వేలు మాత్రమే అమ్మఒడి జమ అయినట్లు జిల్లాలోనే కోకొల్లలుగా ఉన్నాయి. అర్హత వున్నా అమ్మఒడి అందని విద్యార్థులు రాష్ట్రవ్యాప్తంగా లక్షల సంఖ్యలో ఉన్నారన్నారు. రాష్ట్రంలో 84 లక్షల మంది విద్యార్థులకు అమ్మఒడి అర్హత ఉండగా కేవలం 44 లక్షల మంది విద్యార్థులకు మాత్రమే చేసి రెండు వేల కోత 13 వేల సహాయం అందుతుందన్నారు. 2021-22 ఆర్థిక సంవత్సరంలో అమ్మఒడిని విద్యార్థులకు అందకుండా వైసీపీప్రభుత్వం దగా చేసింది. విద్యార్థుల గొంతు కోసి నిధులు మిగిల్చుకునే కుట్రకు తెరలేపింది. 3 విడతల విద్యాదీవెన బకాయిలు దాదాపు 2 వేల కోట్లను వైసీపీ ప్రభుత్వం పెండింగ్‌లో ఉంచింది. ఫీజులు విడుదల కాక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.వసతి దీవెన పథకం అర్హులకు 4విడతల సాయం నిలిచి ఉందని దాదాపు 2 వేల కోట్లు పెండింగ్ బకాయిలు ప్రభుత్వం చెల్లించాల్సి ఉందన్నారు. అదికారంలోకి వస్తే మేనమామలా చుసుకుంటానని విద్యార్థులను నాడు జగన్‌మోహన్‌రెడ్డి నమ్మించి నేడు కంసమామ అవతారం ఎత్తారన్నారు. ఇప్పటికైనా వైసీపీ ప్రభుత్వం కళ్లు తెరిచి విద్యార్థుల ఫీజులు చెల్లించాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## వలంటీర్ల పోస్టులకు ఇంటర్వ్యూలు



**చాగలమర్రి,ఆగస్టు8,ప్రభాతవార్త:** చాగలమర్రి మండలంలోని పలు గ్రామాల్లో ఖాళీగా ఉన్న ఏడు వలంటీర్ల పోస్టులకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మండల అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. చాగలమర్రి పట్టణంలో 3,చింతలచెరువు 2,కలుగొట్లపల్లె 1,తోడేళ్లపల్లె 1 పోస్టులు ఉన్నాయన్నారు.ఈ ఖాళీగా ఉన్న పోస్టులకు 13 మంది దరఖాస్తు చేసుకోగా 8 మంది ఇంటర్వ్యూకు హాజరయ్యారన్నారు.వీరికి ఎంపిడివో మహబూబ్ దౌలా,తహసీల్దార్ సుభద్రమ్మ,పీఆర్ ఏఈ కొండారెడ్డిలు ఇంటర్వ్యూలు నిర్వహించారు.

## నేడు జరిగే మహా కార్మిక గర్జన -కార్మిక వ్యతిరేకి మోడీ పతనానికి నాంది..!

**:- విజయవాడకు బయల్దేరుతున్న ఏఐటియుసి కార్యకర్తలను ముందస్తుగా అదుపులోకి తీసుకున్న పోలీసులు**



**దేవనకొండ,ఆగస్టు 8,ప్రభాత వార్త :** విజయవాడలో నేడు జరిగే మహా కార్మిక గర్జన-కార్మిక వ్యతిరేకి నరేంద్రమోడీ పతనానికి నాంది అని ఏఐటి యుసి ఆశావర్కర్స్ యూని యన్ జిల్లా అధ్యక్షుడు నరస రావు అన్నారు. విజయవాడలో జరిగే కార్య క్రమంలో పాల్గొనేందుకు దేవనకొండ నుండి తరలివెళ్తున్న ఏఐటీయుసి కార్మికులను మంగళవారం ముందస్తుగా పోలీసులు అదుపులోకి తీసుకుని స్టేషన్‌లో ఉంచారు. ఈ సందర్భంగా నరసరావు మాట్లాడుతూ క్విట్ మోడీ-సేవ్ ఇండియా అనే నినాదంతో ఈ దేశ ప్రజల రక్షణకు ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణకు కార్మికుల శ్రమను కార్పొరేట్లకు దోచిపెట్టే విధానానికి వ్యతిరేకంగా మరో స్వాతంత్ర్య పోరాటానికి సూచికగా క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో విజయవాడలో పెద్దఎత్తున కార్మిక గర్జన నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న లక్షలాది మంది కార్మికులు నేడు తినడానికి తిండి లేని పరిస్థితిలో జీవనం కొనసాగిస్తున్నారన్నారు. కాంట్రాక్ట్, ఔట్‌సోరి ్సంగ్ ఉద్యోగస్తులు ఎన్నో ఏళ్లుగా పనిచేస్తూ రెగ్యులర్ కాక అనేక అవస్థలు పడుతున్నారని వెట్టిచాకిరి చేస్తున్నారన్నారు. దేశంలో ప్రధాన వనరులైన రైల్వే,ఎయిర్‌పోర్ట్,ఎల్ఐసి,బ్యాంకులు ఇలా అనేక ప్రభుత్వ రంగ పరిశ్రమలను నష్టాల పేరుతో ఆదానీ,అంబానీలకు కట్టబెట్టడం దేశ ఆర్థిక సంపదను దోచిపెట్టడమేనని వారు విమర్శించారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అన్నారు. దేశాన్ని తాకట్టు పెట్టే పరిస్థితి వస్తుందని నరేంద్రమోడీని తక్షణమే గద్దె దించాలని కోరుతూ నేడు విజయవాడలో జరగబోయే కార్మిక గర్జనలో లక్షలాది మంది కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పోలీసుల అదుపులో ఉన్నవారు ఏఐటియుసి నాయకులు భాషా,రామాంజి,రామాంజి,హమాలీ యూనియన్ నాయకులు దస్తగిరి,ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు గోపాల్,నరేష్,భాస్కర్,జహంగీర్ భాషా తదతరులు పాల్గొనా ్నరు.

## కుల,మతాలకు అతీతంగా క్విట్ ఇండియా ఉద్యమం



**ఆదోని రూరల్,ఆగస్టు 8,ప్రభాతవార్త :** 1942 ఆగస్టు 8న మహాత్మగాంధీజీ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఆద్వర్యంలో చేపట్టిన క్విట్ ఇండియా ఉద్యమంలో కుల,మతాలకు అతీతంగా పాల్గొన్నారని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్ జ్ నీలకంఠప్ప అన్నారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ బ్రిటీష్ పాలనను అంతం చేయాలనే డిమాండ్ చేస్తూ రెండో ప్రపంచ యుద్దం సమయంలో క్విట్ ఇండియా ఉద్యమానికి పిలుపునిచ్చారన్నారు. గాంధీజీ ప్రసంగంలో డూఆర్‌డై అనే నినాదం కూడా ఎంతో ఆకట్టుకుందన్నారు. అప్పట్లో బ్రిటీష్ వారి ప్రభుత్వం భారతీయులను దాదాపు 10వేల మంది నాయకులను అరెస్టు చేసి 1945వరకు జైల్లో వేసిందన్నారు. ఈ ఉద్యమంలో ఎంతోమంది భారతీయులు కుల,మతాలకు అతీతంగా పాల్గొన్నారన్నారు. ఉద్యమ స్ఫూర్తిలో ఎంతోమంది భారతీయులు తమ ప్రాణాలు కూడా త్యాగం చేయడానికి సిద్దమయ్యారన్నారు. ఎన్నో ఉద్యమాలు..ఎన్నో బలిదానాలు..ప్రాణ త్యాగాలు..అర్పించిన భారత స్వాతంత్ర్యానికి నేడు కుల,మతాలతో కొట్టుమిట్టాడుతుందని విమర్శించారు. దేశంలో శాంతిభద్రతలు నెలకొల్పాలన్న,అందరు సమానమే అని సమతాభావం నెలకొల్పేది కేవలం ఒక్క కాంగ్రెస్ పార్టీకే సాధ్యమైందన్నారు. ఈ సమావేశంలో పట్టణ కార్య నిర్వాహణ అధ్యక్షులు దిలీప్‌దోకా,రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మారుతిరావు,కార్యదర్శి సాయినాథ్,ఐఎన్‌టియుసి జయరాం,మనియార్ ఇర్ఫాన్,నాగేష్,శ్రీనిత్,నిసార్ అహ్మద్,మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే ఎస్‌వి మోహన్‌రెడ్డి అధ్వర్యంలో టిడిపి నుంచి వైసీపీలో చేరిన చంద్రకళాబాయి



**కల్లూరు, ఆగష్టు 8, ప్రభా తవార్త:** కర్నూలు మాజీ శాసన సభ్యులు ఎస్‌వి మో హన్‌రెడ్డి, కర్నూలు జిల్లా కెడిసిసి బ్యాంకు చైర్ పర్స న్ విజయ మనోహరి అధ్వ ర ్యంలో టిడిపి నాయకు రాలు చంద్రకళాబాయి టిడిపి నుండి వైఎస్సార్‌సీపీ పార్టీలో చేరారు. చంద్రకళాబాయి మంగళవారం వైయస్ఆర్‌సీపీ కండువా కప్పుకున్నారు. అలాగే అశాలత, వినయ్ కుమార్ వీరితో పాటు 200 మంది తెలుగుదేశం పార్టీ వీడి వైసీపీ పార్టీలో చేరారు. ఈసందర ్భంగా ఎస్‌వి మోహన్‌రెడ్డి మాట్లాడూతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న మంచి పనులు చూసి తమకు తామే పార్టీలో చేరారని, నవరత్నాల ద్వారా ప్రజలు సద్వినియోగం చేసుకున్నారని తెలిపారు. రానున్న కాలంలో మళ్లీ వైయస్ఆర్‌సీపీ పార్టీ అధికారంలోకి వస్తుందని జగన్‌మోహన్‌రెడ్డి ఇంకా జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు ఇంకా ఎంతో మేలు చేస్తారని ఆయన తెలిపారు. చంద్రకళాబాయి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో తమకు ఏమి గుర్తింపు దక్కలేదని తాను ఎంతో పార్టీకి సేవలు చేశానని అయినా కూడ గుర్తించలేదని అవేదన చెందారు. అందుకే తెలుగుదేశం పార్టీని వీడి వైసీపీపార్టీలో చేరినట్లు ఇప్పుడు చాల ఆనందంగా ఉందని తెలిపారు. ఇక పార్టీ కోసం తాను ఎప్పుడు కష్టపడతానని ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈకార్యక్రమంలో అశలత, వినయ్‌కుమార్, వైసీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నామినేషన్ ప్రక్రియ ప్రారంభం



**చాగలమర్రి,ఆగస్టు8,ప్రభాతవార్త:** చాగలమర్రి మండలంలో గ్రామ పంచాయతీలకు సంబంధించి వార్డుమెంబర్లకు నామినేషన్ల ప్రక్రియ మంగళవారం ప్రారంభమైంది.మండల పరిధిలోని బ్రాహ్మణపల్లె గ్రామంలో 5వ వార్డు సభ్యుడు మరణించడంతో ఎన్నికల నియమా వళి విడుదల చేయడంతో మంగళవారం నుండి నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైంది.బ్రాహ్మణ పల్లె 5వ వార్డు సభ్యునిగా బొల్లవరం శ్రీనివాసరెడ్డి నామినేషన్ వేశారు.ఎన్నికల అధికారి అనురాధ,స్వర్ణకుమార్‌లకు తన నామినేషన్ పత్రాలు అందజేశారు.అలాగే రాంపల్లె గ్రామంలో 3వ వార్డుకు ఎన్నిక ప్రక్రియ ప్రారంభమైందని మండల ఎన్నికల అధికారి మహబూబ్ దౌలా తెలిపారు.రాంపల్లె 3వ వార్డు బీసీ మహిళ,బ్రాహ్మణపల్లె 5వ వార్డు ఓసీ పురుషుడికి కేటాయించడం జరిగిందన్నారు.రాంపల్లె 55,బ్రాహ్మణపల్లెలో 75ఓటు హక్కు వినియోగించుకోనున్నారన్నారు.8వ తేది నుండి 10వ తేది వరకు నామినేషన్ ప్రక్రియ,11న పరిశీలన,12న పత్రాల పరిశీలన,13న వార్డు మెంబర్ల డిక్లరేషన్,14న ఉపసంహరణ,19న ఎన్నికలు,అదే రోజే ఓట్ల లెక్కింపు జరుగుతాయని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఈదుల బ్రహ్మనందరెడ్డి,రామగోవిందరెడ్డి,రాజు,చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## మోడీ హటావో... భారత్ బచావో



**గడివేముల, ఆగస్టు08, ప్రభాతవార్త ;** క్విట్ ఇండియా స్ఫూర్తితో మోడీ హటావో... భారత్ బచావో అని సీఐటీయూ మండల కార్యదర్శి మద్దిలేటి, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎల్ల సుబ్బయ్య పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం వారు మాట్లాడుతూ మండలంలో సీఐటీయూ నాయకులు ఈనెల 9వ తేదీన బీజేపీ నరేంద్రమోదీ ప్రభుత్వంపై వ్యతిరేకంగా మరో క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో మోడీ హటావో.. భారత్‌బచావో అనే నినాదంతో నిర్వహించబోతున్న కార్మిక కర్షక ప్రదర్శలను జయప్రదం చేయాలన్నారు. ప్రజా సంఘాల ఆద్వర్యంలో బకు ఆటో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం బ్రిటీష సామ్రాజ్యంపై ఆనాడు స్వాత్తరర్య సమరయోధులు దేశ ప్రజలు క్విట్ ఇండియా ఉద్యమం నిర్వహించడం జరిగిందన్నారు. కార్మికుల స్వేచ్ఛ కోసం కార్మిక సంఘాలు ఐక్యమత్యంతో కార్మిక హక్కులను కాపాడుకోవాలన్నారు. రెండోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ నరేంద్రమోదీ ప్రభుత్వం కార్మిక వ్యవస ్థఉ పూర్తిగా అడ్డుగోలు విడుదల చేసి కార్మికులను బానిసలుగా మార్చి కార్పొరేట్ శక్తులకు పెట్టుబడిదారులకు ఈ నరేంద్రమోదీ ఊడిగం చేస్తుందని మండి పడ్డారు. క్విట్ ఇండియా ఉద్యమస్ఫూర్తితో ఈనెల 9న అన్ని కార్మిక సంఘాలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భారీ ప్రదర్శనకు కార్మికులు తరలివచ్చి నరేంద్రమోదీ హఠావో, దేశ్‌కి బచావో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. 44 కార్మిక చట్టాలను నాలుగు కోడలుగా కుదించి కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతున్నారన్నారు. మోడీ ప్రభుత్వాన్ని కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, ఉద్యమాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి రామ్ మద్దిలేటి, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నాగమణి, ఎల్ల సుబ్బయ్య, వెంకటశివుడు, ఆటో కార్మికులు, వీఓఏ, ఎపారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బస్ సౌకర్యం కల్పించాలి - ఎస్ఎఫ్ఐ



**కర్నూలు విద్య, ఆగష్టు 8, ప్రభాతవార్త:** మండలంలోని కొత్తపేట నుంచి సుంకేసుల మీదుగా కర్నూలుకు వచ్చే విద్యార్థులకు బస్ సౌకర్యం లేక చాల ఇబ్బందులు పడుతున్నారని మంగళవారం ఆర్టీసి డిపో మేనేజర్ అఫీసు ముందు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అనంతరం డిపో అధికారులకు వినతిపత్రం ఇచ్చారు. కార్య క్రమాన్ని ఉద్దేశించి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రంగప్ప, అబ్దుల్లా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద బడుగు బలహీనవర్గాల వర్గాల విద్యార్థులకు ప్రభుత్వం విద్యను దూరం చేయడాన్ని ఉద్దేశించి సమయానికి బస్సులు నడపడం లేదని వారు మండిపడ్డారు. విద్యార్థులు డిపో మేనేజరును పలుమార్లు మీ ఊరికి బస్లుసు వేయడం కుదరదని అన్నారని పేర్కొన్నారు. ఎందుకు బస్సు సౌకర్యం కల్పించరని అడగ్గా రోడ్డు సౌకర్యం లేదన్నారు. నూతన రోడ్డు వేసినప్పటికి కూడ విద్యార్థి బస్సులు నడపడానికి కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. వందలాది మంది విద్యార్థిని విద్యార్థులు సమాయానికి బస్సులు రాకపోవడం వల్ల ఆటో చార్జీలకు డబ్బులు లేక విద్యను మధ్యలోనే అపేసే పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. ఇప్పటికైనా డిపో మేనేజరు స్పందించి కొత్తకోట, సుంకేసుల, కొంతలపాడు, ఆర్‌కె దుద్దుల, తొలిశాపురం, ఎదురురు, జి సింగవరం, నిజ్జురు, మునగాలపాడు గ్రామాల మీదుగా కర్నూలు వరకు సమయానికి బస్సులు నడపాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో సిటి అధ్యక్ష కార్యదర్శులు అమర్, సాయి, ఉదయ్, కర్నూలు మండల కార్యదర్శి అంజి, మనోజ్, చిన్న, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## గరుసు వేసి రోడ్డును బాగు చేసిన నాయకులు

**- హర్ష వ్యక్తం చేసిన ప్రజలు**



**కౌతాళం, ఆగస్టు08, ప్రభాతవార్త ;** మండలకేంద్రమైన కౌతాళంలో మండల వైఎస్సార్సీపీ నాయకులు దేశాయ్ ప్రహ్లాద్ ఆచారి సహకారంతో గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎస్.పాల్‌దినకర్ ఆధ్వర్యంలో గరుసుమట్టి వేసి రోడ్డును చదును చేశారు. ఈ మేరకు మంగళవారం స్థానిక తలారి గేరి, ఎస్సీ కాలనీ, పింజారిగేరి, హనుమనగర్, వివిధ వార్డుల్లో వర్షానికి దెబ్బతిన్న రోడ్డుపై గరుసు వేసి మరమ్మతులు చేశారు. అలాగే మిగిలిన ఏరియాల్లో కూడా గరుసు వేస్తామమని సర్పంచ్ తెలిపారు. గరుసు వేసి రోడ్డును బాగు చేయడంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బుజ్జిస్వామి, ఉప సర్పంచ్ సక్కరి తిక్కయ్య, వడ్డే రామన్న, ఉమాపతి, మాజీ సర్పంచ్ అవతారం, చౌదరిబసవ, సమ్మద్, వార్డుమెంబర్ రామకృష్ణ, వడ్డే హుసేని, వీరేష్, యర్రబాషా తదితరులు పాల్గొన్నారు.

## 11న వాహనాల వేలం పాటలు



**ఆదోనిటౌన్, ఆగస్టు08, ప్రభాతవార్త ;** జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ ఆదేశాల మేరకు ఆదోని సబ్ డివిజన్‌లలో వివిధ పోలీస్‌స్టేషన్‌లలో ఎక్సైజ్ కేసుల్లో సీజ్ చేయబడిన 64 వాహనాలకు ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఈనెల 11వ తేదీన వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు డీయస్పీ శివనారాయణస్వామి మంగళవారం విలేకరులకు తెలిపారు. ఇందులో ఒక ఫోర్ వీలర్, ఆరు త్రీవీలర్స్, 57 టూ వీలర్స్ వాహనాలు ఉన్నాయన్నారు. ఆసక్తి గల వారు ప్రవేశ రుసుము చెల్లించి, ఆధార్‌కార్డు, ఐడీ ప్రూఫ్‌లను తీసుకొని వచ్చి వేలం పాటలో పాల్గొనాలని సూచించారు. మరిన్ని వివరాలకు స్థానిక పోలీస్‌స్టేషన్‌ను సంప్రదించాలన్నారు.

## మూడు వాలంటరీ పోస్టులకు ఇంటర్వూవారు పూర్తి



**కోవెలకుంట్ల,అగస్టు 8,ప్రభాతవార్త :** సంజామల మండలంలోని ఖాళీ అయిన మూడు వాలంటరీ పోస్టుల కు ఇంటర్వూలు మంగలవారము పూర్తి చేశామని యంపిడిఓ నాగకుమారు చెప్పారు. మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూరుల నిర్వహించామని చెప్పారు. అందులో హోత్రమాన్‌దిన్నె వాలంటరీగా రోజామణి, ఎగో ్గని వాలంటరీగా మధుశివ, అర్‌లింగందిన్నె వాలంటరీ ప్రవళికలు ఎంపికైనట్లు అయన చెప్పారు. ఈకార్యక్రమంలో ఎఓ విజయకుమారరెడ్డి పాల్గొనా ్నరు.

## పెషేంట్లపై డాక్టర్లు, నర్సులు, అధికారుల మొండి వైఖరి విడనాడాలి



**నంద్యాల హాస్పటల్, ఆగష్టు 8, ప్రభాతవార్త:** ప్రభుత్వ సర్వజన జనరల్ అసుపత్రిలో పెషే ంట్లపై డాక్టర్లు, నర్సులు, అధికారుల వైఖరి సరిగా లేదని పెషేంట్లపై వీరు వ్యవహారిస్తున్న మొండి వైఖరి విడనాడాలని సిపిఐ పట్టణ కార్యదర్శి ప్రసాద్, సహాయ కార్యదర్శి సోమన్న, ఎఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఏ సురేష్, సిపిఐ నాయకులు సుబ ్బరాయుడు, కలాం బాష, మహబూబ్ బాషలు తెలిపారు. అనంతరం పట్టణ సిపిఐ కార్యదర్శి ప్రసాద్‌మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో పెద్ద అసుపత్రి పేదలకు ఉపయోగకరంగా ఉండేది కానీ ఇప్పుడు అన్ని హంగులు, అర్భాటాలు కల్పించామని అధికారులు చెబుతున్నారు. ఇప్పుడు పేదలకు అది అందని ద్రాక్ష పండులా మారిందన్నారు. మొన్నటి రోజు అక్సిజన్ సరైన సమయంలో అందించకపోవడం వల్ల నలుగురు చిన్నారులు మరణించడం జరిగింది. నిన్నటి దినం అసుప త్రిలో పెషెంట్లు, పెషేంట్ల బంధువులు వనభోజనాలకు వెళ్లిన తరహాలో ఓపి టిక్కెట్ల కోసం కూ ్యలైన్లలో గంటల కొద్ది బారులు తీరారు. ఇలా ఎందుకు నిలుచున్నారని అడగ్గా మాకు ఓపి టిక్కెట్ కావాలంటే స్మార్ట్‌ఫోన్ కావాలంట ఓటిపి వస్తుందంటా వారికి చెబితే మాకు ఓపి టిక్కెట్ ఇస్తారంటా ఇలా గంటల కొద్ది నిలబడి 12 గంటలు దాటితే డాక్టర్లు వెళ్లిపోతారు మరలా రేపురావాలంటే పనులు, చార్జీలు వృధా అవుతున్నాయి అని అవేదన చెందుతున్నారు. ముఖ్యంగా డాక్టర్లు, నర్సులు ఆసుపత్రికి సకాలంలో రారు. పెషెంట్లను పట్టించుకోరు. నర్సులు పేషెంట్లపై దురుసుగా ప్రవర్తించడం ఇలా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అవేదన చెందారు. ఆసుపత్రిలో పేదలకుల సరైన వైద్యం అందే వరకు సిపిఐ పట్టణ సమితి అధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

## మార్కెట్‌యార్డు నందు సెల్ఫీ ఛాలెంజ్

**కర్నూలు అర్బన్, ఆగష్టు 8, ప్రభాతవార్త:** మార్కెట్ యార్డు నందు సెల్ఫీ ఛాలెంజ్ అంటూ గౌరుచరితారెడ్డి అవాస్తవాలు మాట్లాడడం సబబు కాదని మార్కెట్‌యార్డు కమిటీ ఉపాధ్యక్షులు భీమేశ్వర్‌రెడ్డి, కమిటీ సభ్యులు కేశవరెడ్డి, రంగన్న, విజయలక్ష్మీలు ఖండించారు. కోల్డ్ సో ్టరేజ్ నిర్మాణం కేంద్ర ప్రభుత ్వం ఆర్డిఐఎఫ్ నిధుల కింద మంజూరు చేసి నిర్మాణ పని సగం ఉండగానే అపివేయడం జరిగింది. ఏవరైనా అసక్తిగల వారు మిగిలిన నిర్మాణాన్ని లీజు రూపంలో ఇవ్వడానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని తెలుసుకోవాలన్నారు. కోల్డ్ సో ్టరేజ్ గతంలో ఏప్రభుత్వం మంజూరు చేసిందో తెలుసుకొని నిజ నిజాలను నిర్ధారించుకోవాలని సూచించారు. రూ.6 కోట్లతో జంబోషెడ్ నిర్మాణం చేయడం జరిగిందని రైతులకు తూకాల్లో ఎలాంటి అన్యాయం జరగకుండా చర్యలు తీసుకోవడం జరిగింది. మార్కెట్‌యార్డు రైతుల శ్రేయస్సు కొరకు రాష్ట్ర ప్రభుత్వం కోటి రూపాయలు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని ఈసందర్భంగా తెలియజేశారు.


**NATIONAL SEEDS CORPORATION LIMITED**
(A Government of India Undertaking)
"An ISO 9001:2015 & ISO 14001:2015 Company"
REGIONAL OFFICE, 17-11,Tukaram Gate, Lalaguda, Secunderabad-500017.(TG) PH: 040 -27731152, 27730635, Mail ID- rm.secunderabad@indiaseeds.com

**NOTICE INVITING E-TENDER**

National Seeds Corporation Limited, Regional office, Secunderabad invite tenders through e-tendering for purchase of Black Gram T9/PU31/PU1 and Paddy RNR 15048/BPT 5204 Certified or Truthfully Labelled (TL) seeds from reputed seed producers / suppliers. Tender Document can be downloaded from **website https://indiaseeds.enivida.com from 09.08.2023, 13.00 hrs.** The Tender fee is Rs.1180 and for further details visits our website www.indiaseeds.com. Tenders without Tender Fee and EMD will be rejected. Last Date for submission of online tender is 24.08.2023 till 14.00 hrs. and the date of opening technical bid is 24.08.2023 at 14.30 hrs. If opening date happens to be holiday, the tender will be opened on next working day. If any changes will be placed only on NSC web-site.

No. 1(23)/Mktg(BG &paddy)/NSC-HYD/2023-24/
Date: 08.08.2023

Regional Manager
National Seeds Corporation
Secunderabad

## రవాణా శాఖలో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలి

-అవినీతికి అస్కారం ఉండకూడదు
-రాయలసీమ జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమిషనరు



**నంద్యాల, ఆగష్టు 8, ప్రభాతవార్త:** రవాణాశాఖలో కార్యాలయానికి వచ్చే ప్రజలకు మరింత పారదర్శకంగా సేవలు అందించేందుకు అధికారులు, సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలని రాయలసీమ జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమిషనరు బసిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నంద్యాల రవాణాశాఖ కార్యాలయాన్ని అకస్మికంగా తనిఖీచేసి సందర్శించారు. ఇందులో భాగంగా వాహన డీలర్లు, రవాణాశాఖ సిబ్బందితో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. అర్టీఓ శివారెడ్డి, అధికారులు శ్రీకాంత్, నాయక్, అడ్మినిస్ట్రేటివ్ అధికారి సువర్ణకుమారి, అధ్వర్యంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి డీలర్లకుసంబంధించి వాహనాల యొక్క అమ్మకాలు లైఫ్ టాక్స్ ఫీజులు ఇతరవివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. వాహన వెబ్‌సైట్‌లో వాహనాల రిజిస్ట్రేషన్ తదితర అంశాల పనితీరును పరిశీలించారు. నంద్యాల, డోన్ ఆత్మకూరు, రవాణాశాఖ కార్యాలయాల సిబ్బందితో వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు పారదర్శకమైన పాలన అందించాలని అవినీతికిఅస్కారం లేకుండా కార్యాలయ సిబ్బంది పనితీరు మెరుగుపరుచుకోవాలని సూచించారు. ఈసందర్భంగా సిబ్బంది వాహన డీలర్లు బసిరెడ్డిని సన్మానించారు.

## మున్సిపల్ టౌన్ హాల్‌లో ఏసిలు ఛోరీ

**నంద్యాల క్రైం, ఆగష్టు 8, ప్రభాతవార్త:** పట్టణ నడిబొడ్డులో ఉన్న టౌన్ హాల్‌లో రెండు ఏసి యూనిట్లు చోరీ జరిగిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. ఇంటిదొంగలా? బయటి దొంగలా అనే విషయం పోలీస్ కోణం దర్యాప్తుల తేలనుంది. వివరాల్లోకి వెళ్లితే మున్సిపల్ టౌన్ హాల్‌లో ప్రభుత్వ ప్రోగ్రామ్‌లు కోసం కట్టారు. కాగ ప్రైవేట్‌ఫంక్షన్ హాళ్ళకు కూడ రెంట్‌కు ఇస్తారు. మున్సిపల్ శాఖ నిర్ణితమైన రేటుకు రెంట్‌కు ఇస్తారు. ఏటా లక్షల్లో ఆదాయం వస్తుంది టౌన్‌హాల్‌కు. మున్సిపల్ అధికారులు ఫిర్యాదులో దొంగతనం తేలనుంది

## అసుపత్రిలో పలు విభాగాల అధ్యాపకులతో సమావేశం



**కర్నూలు అర్బన్, ఆగష్టు 8, ప్రభాతవార్త:** ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో వైద్య అధ్యాపకులతో సమీక్ష సమావేశం జరిగింది. ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. వెంకటరంగారెడ్డి మాట్లాడుతూ పలు విభాగాల వైద్య అధ్యాపకులతో సమీక్ష నిర్వహించిన అనంతరం వైద్య అధ్యాపకులు, ఆసుపత్రి సిబ్బంది ప్రతి ఒక్కరు సమయపాలనతో విధులు నిర్వహిస్తు ఉండాని మరియు అసుపత్రలోని ఓపి, ఐపి విభాగాలను వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండేలా హెచ్ఓడిలకు తెలియజేశారు. అసుపత్రిలోని అన్ని వైద్య అధ్యాపకులు వైద్యులు, మరియు సిబ్బంది యొక్క ఎఫ్ఆర్ఎస్ మరియు రిజిష్టర్ మెయింటెన్ చేయాలని హెచ్ఓడిలకు తెలియజేశారు. పెషేంట్లను అవుట్‌సైడ్ ఇన్విస్టిగేషన్ ్సలకు పంపకుండా తగు చర్యలు తీసుకోవాలని హెచ్ఓడిఎస్‌కు అదేశించారు. అన్నివిభాగాధిపతులతో ల్యాబ్ ఇన్విస్టిగేషన్‌కు సంబంధించి పెషేంట్స్‌కు అందుబాటులోకి తీసుకురావడం కోసం మంగళవారం సమీక్ష నిర్వహించారు. పెషెంట్స్‌కు అవసరమైన మందులు, స క్రమంగా వైద్యం అందించాలని హెచ్ఓడిలను అదేశించారు. ఆసుపత్రుల్లో హెచ్ఓడి మీటింగ్‌లో వైద్య అధ్యాపకుల నుండి వినతులనుస్వీకరించి అనంతరం వారి వినతులను పరిస్కరించడానికి టీమ్‌వర్కు చేస్తు ఆసుపత్రికి అవసరమైన మందులు, మరియు ఇతరత్రా కొనుగోలు చేసి వారికిచేరేలా పరిష్కరిస్తానని తెలియజేశారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన కర్నూలు, వైద్యకళాశాల అడిషనల్ డిఎంఈఅండ్ ప్రిన్సిపాల్ డా. సుధాకర్, ఈకార్యక్రమానికి అనుపత్రి డిప్యూటి సూపరింటెండెంట్ ప్రభాకర్‌రెడ్డి, సిఎస్ఆర్ఎంఓ డా. వెంకటేశ్వర్‌రెడ్డి, డిప్యూటి సిఎస్ఆర్ఎంఓ హేమనళిని డాక్టర్లు పాల్గొన్నట్లు తెలిపారు.

## ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య



మృతి చెందిన జయరాముడు

**బనగానపల్లె, ఆగస్టు8, ప్రభాతవార్త:** మండలంలోని నందివర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలో గల రామకృష్ణాపురం గ్రామానికి చెందిన చల్లా కావేరి జయరాముడు(50) అనే వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డట్లు నందివర్గం పోలీసులు మంగళవారం తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన జయరాముడు భార్య ప్రవర్తన సరిగాలేకపోవడంతో ఈ విషయమై పెద్దమనుషుల దగ్గర పంచాయతీ జరిగినప్పటికి భార్య ప్రవర్తనలో మార్పురాలేదన్నారు. దీంతో జయరాముడు గ్రామంలోని దండు హుసేని దర్గా దగ్గర మినరల్ వాటర్ ప్లాంట్ వెనుక గల వేపచెట్టుకు తాడుతో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు మృతుడి కుమారుడు చల్లా కావేరి మధుకిషోర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# మనమంతా ఒక్కటే!..

:-జీవిద్దాం..జీవించనిద్దాం: భారతీయ సంస్కృతి..

:-ప్రేమిద్దాం.. సహనం వహిద్దాం: క్రైస్తవ నినాదం..

:-మణిపూర్ ఘటనలకు క్రైస్తవుల నిరసన..

:-కోసిగిలో క్రైస్తవుల భారీ ర్యాలీ..

:-జనసంద్రమైన రహదారులు..రోడ్డుపై మోకాలుపై ప్రార్థనలు..



**కోసిగి, ఆగస్టు 8, ప్రభాతవార్త :** "మతాలు, భాష, ప్రాంతాలు వేరైనా మనమంతా ఒక్క టే అనే నినాదాలు ఆ ప్రాంతంలో మారుమ్రోగాయి.. చిన్న, పెద్ద తేడా లేకుండా ప్లే కార్డులు చేతపట్టుకుని ర్యాలీలో పాల్గొన్నారు.. క్రీస్తు గీతాలాపనలతో..జీవిద్దాం జీవించనిద్దాం ఇది మన భారతీయ సంస్కృతి, ప్రేమిద్దాం, ప్రేమించనిద్దాం ఇది మన క్రైస్తవ నినాదం అనే సంకల్పంతో మణిపూర్‌లో క్రైస్తవులపై జరిగిన దాడులకు నిరసనగా మంగళవారం క్రైస్తవులు శాంతి ర్యాలీని కోసిగిలోని కడపాలెం వీదిలో ఉన్న క్రీస్తుసంఘం చర్చి నుంచి గ్రామ పురవీదుల గుండా వైఎస్సార్ సర్కిల్ వరకు సాగింది.. వేలాది మంది క్రైస్తవులు ర్యాలీలో పాల్గొనడంతో కోసిగిలోని ప్రధాన రహదారులన్నీ జనసంద్రంగా మారింది"..

మణిపూర్ రాష్ట్రంలో క్రైస్తవులపై జరిగిన దాడులు, హింసకు నిరసనగా, బాధితులకు సంఘీభావంతో క్రైస్తవులు క్రీస్తు సంఘం సీనియర్ పాస్టర్ డాక్టర్ రాజరత్నం, దేవపుత్ర, సీనియర్ సంఘపెద్ద మాణిక్యరాజుల ఆధ్వర్యంలో వివిధ మండలాలు, గ్రామాల నుంచి వచ్చిన క్రైస్తవులు మంగళవారం శాంతిర్యాలీని నిర్వహించారు.. ముందుగా కడపాలెం వీధిలో ఉన్న క్రీస్తుసంఘం చర్చిలో ప్రార్థనలు జరిపి అక్కడి నుండి ప్లేకార్డులు, బ్యానర్లు చేత పట్టి ర్యాలీని ప్రారంభించారు.. అక్కడి నుండి నాడిగేని వీది గుండా వెళ్లి అంబేద్కర్ నగర్‌లో ఉన్న బిఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళ్లలర్పించారు.. అలాగే అక్కడి నుండి ర్యాలీ తిరిగి ప్రారంభమై బస్టాండ్ మీదుగా వైఎస్సార్ సర్కిల్ వరకు భారీగా కొనసాగింది.. వైఎస్సార్ సర్కిల్ చేరుకున్న తరువాత క్రైస్తవ సోదరులు మోకాళ్ల వంచి మణిపూర్‌లో శాంతియుత వాతావరణం నెలకొల్పడానికి, మణిపూర్ బాధితులకు ప్రభుత్వం అండగా ఉండాలని ప్రార్థనలు చేసారు.. ముఖ్యంగా క్రైస్తవులకు రక్షణ కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు..**ఎందుకో ద్వేషం క్రైస్తవ్యంపై:** ఎందుకో ద్వేషం క్రైస్తవ్యంపై..చేసిరా ద్రోహం క్రైస్తవ్యం మరీ నీకు.. స్వార్థ జీవుల పాలనలో న్యాయం నలిగేనా అనే పాటతో మణిపూర్ మహిళలపై దాడులు జరినప్పటికీ పాలకులు ఎటువంటి చర్యలు తీసుకోవడంపై అక్కడ మానవత్వం ఉందా అని పాటతో మౌంట్ కార్మెల్ పాఠశాల ఉపాధ్యాయుడు శ్రీనివాసులు పాడి వినిపించారు.. అనంతరం దైవ సేవకులు ప్రేమకుమార్, ముత్తుమనోహర్, సుమిత్ర, సురేష్, చర్చి ఫాదర్ టోనీలు మాట్లాడుతూ దేశంలో క్రైస్తవులపై రోజు రోజుకు హత్యాచారాలు, అత్యాచారాలు జరిగిపోతున్నాయని, ముఖ్యంగా క్రైస్తవ మహిళల పట్ల అనుచితంగా ప్రవర్తిస్తు వివస్త్రలను చేస్తున్నప్పటికి పాలకులు వివక్షతతో చూస్తు ఉన్నారే తప్ప ఏలాంటి చర్యలు తీసుకోవపోవడం సిగ్గుచేటన్నారు.. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అన్ని కులాలకు, అన్ని మతాలకు సమాన హక్కులు కల్పించి రాజ్యాంగం రాస్తే, పాలకులు తమ రాజకీయ ప్రయోజనాల కోసం రాజ్యాంగాన్ని దిక్కరించి ప్రజలను మనుషులుగా చూడకుండా మత కల్లోలం సృష్టించి మానవత్వాన్ని మంట కలుపుతున్నారని విమర్శించారు.. అంతేకాక తగలబడిపోతున్న మణిపూరులోని చర్చిలు, బాధితుల ఆక్రందనలు, గుండెను కోస్తున్న అమానవీయ సంఘటనలు కన్నీరు తెప్పిస్తున్న హింసా దృశ్యాలను వచ్చిన క్రైస్తవులకు వివరించారు.. అనంతరం దేశ ప్రజలు రక్షణ కొరకు, మణిపూరులో శాంతియుత వాతావరణం నెలకొల్పడానికి అందరూ ప్రార్థనలు చేసారు..అనంతరం స్థానిక రెవిన్యూ కార్యాలయం చేరుకుని నిరసన వ్యక్తం చేసి వినతి పత్రాన్ని రెవిన్యూ అధికారికి అందించారు.. ఈ శాంతియుత ర్యాలీలో ఆయా చర్చిల దైవసేవకులు స్వామిదాసు, జయరాజు, ప్రభుదాసు, భూంపల్లి రాజేష్, దేవరాజు, రాజు, వివిధ గ్రామాలకు చెందిన క్రైస్తవులతో పాటు ఏపి ఎంఆర్‌పియస్ నాయకులు, సంజిపోగు రాజేష్, సొట్టయ్య, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే శ్రీదేవమ్మ



**తుగ్గలి, ఆగస్టు 8, ప్రభాతవార్త :** గిరిజనుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మీటేతాండ, సూర్య తాండ, ఉప్పర్లపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేకు ఆ గ్రామ సర్పంచ్‌లు ప్రభాకర్‌రెడ్డి, రమావత్ బాలమ్మ, ఉప సర్పంచ్ రామాంజనేయులు స్థానిక వైసిపి నాయకుడు సురేంద్రనాథ్‌రెడ్డి, భీమా నాయక్, రామానాయక్, ఎంపిటిసి రామదాసు నాయక్‌లు బాణాసంచా కాలుస్తూ గజమాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే గ్రామాల్లోని గిరిజనుల ఇంటింటికి వెళ్లి వారు పొందిన లబ్ధిని వివరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలందరికి చల్లని దీవెనలతో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం నాలుగేళ్ల పాలన పూర్తయిందన్నారు. ఈ నాలుగేళ్లలో సిఎం జగన్ ప్రజలకు సుపరిపాలన అందించడం జరిగిందన్నారు. దీంతో రాబోయే ఎన్నికల్లో మరోమారు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలంతా అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జిట్టా నాగేష్, పగిడిరాయి జగన్నాథ్‌రెడ్డి, వక్ఫ్‌బోర్డు చైర్మన్ హుస్సేన్, రాతన మోహన్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, కోఆప్షన్‌మెంబర్ చాంద్‌భాషా, జొన్నగిరి గుంతా రఘు, సోమశేఖర్‌రెడ్డి, దివాకర్, సుధాకర్, రాంపురం గంగాధర్, గోవిందరాజులు, బొందిమడుగుల ఈశ్వర్‌రెడ్డి, రామునాయక్, జగదీష్ నాయక్, లాలు నాయక్ ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జీవితంపై విరక్తితో గొంతుకోసుకున్న యువకుడు

:-ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నం :-కాపాడిన మంత్రాలయం పోలీసులు
:-పోలీసులను అభినందించిన ప్రజలు



**మంత్రాలయం, ఆగస్టు 8, ప్రభాతవార్త:** జీవితంలో తన భార్య, బిడ్డను ఇక చూడలేనేమో అన్న బెంగతో మంగళవారం ఓ యువకుడు మంత్రాలయంలో గొంతు కోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. అదే సమయంలో పోలీసులు గమనించి ఆ యువకుడిని కాపాడారు. మంత్రాలయం ఎస్ఐ వేణుగోపాల్‌రాజు తెలిపిన వివరాల మేరకు ఆదోని పట్టణం ఖాజీపురచౌకి మఠంకు చెందిన షేక్ మెహబబ్ భాషా అనే ఓ యువకుడు తనభార్య కూతురుతో కలిసి నివాసం ఉంటున్నాడు. అయితే కుటుంబంలో కలహాలు రావడంతో గత కొంతకాలంగా తనభార్య, కూతురు తమ అత్తవారింట్లో ఉంటున్నారు. సుమారు మూడు నెలల కాలమైనా తనభార్య, కూతురు తన ఇంటికి రాకపోవడంతో ఇక తన జీవితం ఎవరికోసం జీవించాలంటూ జీవితంపై విరక్తిచెంది ఆత్మహత్య చేసుకోవాలని మూడు రోజుల క్రితం మంత్రాలయం వచ్చాడు. శ్రీమఠం పరిసరాల్లో గొంతుకోసుకొని ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నిస్తుండగా అక్కడే వి ధులు నిర్వహిస్తున్న మంత్రాలయం పోలీసులు గమనించి యువకుడిని రక్షించారు. వివరాలు సేకరించి ప్రథమ చికిత్స చేశారు. యువకుడికి ధైర్యం చెప్పి వా రి తల్లిదండ్రులకు అప్పగించారు. యువకుడిని ప్రాణాపాయం నుండి కాపాడిన మంత్రాలయం పోలీసులను ప్రజలు అభినందించారు. వీరివెంట ఏఎస్ఐ ఆనంద్‌రెడ్డి, సిబ్బంది కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

## మైనార్టీల సంక్షేమాన్ని గాలికి వదిలేసిన వైసిపి ప్రభుత్వం..

**ఎమ్మిగనూరు క్రైం, ఆగష్టు 08 ప్రభాతవార్త:** నేను ఉన్నాను..నేను విన్నాను..నేను చూసాను అని కల్లిబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన వైసిపి పార్టీ అన్ని వర్గాలతో పాటు మైనార్టీల సంక్షేమాన్ని కూడ గాలికి వదిలేశారని టిడిపి ఎమ్మిగనూరు నియోజక వర్గ మైనార్టీ సెల్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఉసేన్ సాబ్, తురేగల్ నజీర్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక టిడిపి కార్యాలయం నందు ఎమ్మిగనూరు నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు బివి. జయనాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు మైనార్టీ నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. ఈసంధర్బంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు మైనార్టీలకు ఇచ్చిన హమీ ఇక్కటి అయినా అమలు చేశారా..? అని సూటిగా ప్రశ్నించారు. టిడిపి హయంలో మైనార్టీల ఆడబిడ్డల కోసం అందిస్తున్న దుల్హన్ పథకం రెట్టింపు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి నాలుగునర ఏళ్ల కావస్తున్న ఒక్క రూపాయి కూడ సహయం చేయలేదన్నారు. గోనెగ ండ్ల మండలంలోని ఎర్రబాడు



గ్రామానికి చెందిన మైనార్టీ ఆడబిడ్డ హాజిరాను అత్యాచారం చేసి హత్య చేసి దాదాపు మూడు సంవత్సరాలు కావస్తున్న ఆ కేసులో ఎటువంటి పురోగతి లేదని పేర్కొన్నారు. కేవలం ఎన్నికల్లో మైనార్టీలను ప్రచారాల కోసం వాడుకోవడం తప్ప సంక్షేమ పథకాలు మాత్రం నిల్ అన్నారు. వైసిపి పార్టీ మైనార్టీలను మోసం చేసిన తీరుపై నేడు ఎమ్మిగనూరు పట్టణంలోని తేరుబజారు నందు ఏర్పాటు చేసిన మహాశక్తి కార్యక్రమానికి అన్ని వార్డుల మైనార్టీ నాయకులు, మహిళలతో పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు హాజీ బడేసా, సలాం, దాదా, షాబీర్, సలీం, బందేనవాజ్, ఖాజాబీ, మున్నా, మోసిన్ తదితరులు పాల్గొన్నారు.


## ఆల్బెండజోల్ మాత్రతో పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది



**జూపాడుబంగ్లా, ఆగస్టు 8 ప్రభాతవార్త :** ఆల్బెండజోల్ మాత్రతో పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని వైద్యాధికారి గంగాధర్ అన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం నులిపురుగుల నివారణ వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. అనంతరం ఆల్బెండజోల్ మాత్రలను ఆశల అందజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ డిశంబర్ 10 వతేది జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో నులిపురుగుల నివారణ మాత్రలు పిల్లలకు మింగించడం జరుగుతుందన్నారు. 1 సంవత్సరం నుండి 19 సంవత్సరాల వయస్సులోపు బాలబాలికలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయడం జరుగుతుందన్నారు. పాఠశాలలకు రాని పిల్లలకు డిశంబర్ 17 వతేదిన నులిపురుగుల నివారణ మాత్రలను మింగించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ జ్యోతి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు పావని , నిర్మల, ఆరోగ్యపర్య వేక్షకులు రాముడు, విజలక్ష్మమ్మ, ఉపాధ్యాయులు, ఎంఎల్‌హెచ్‌పిలు, ఆరోగ్యకార్యకర్తలు, అంగన్‌వాడి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మిగనూరులో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాతు

**ఎమ్మిగనూరు క్రైం, ఆగష్టు 08 ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు పట్టణంలో మంగళవారం ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ హైదరాబాద్ కు చెందిన 99 బెటాలియన్ ఫోర్స్ డిప్యూటీ కమాండర్ టిపి. భాఫేల్ అధ్వర్యంలో కవాతు నిర్వహించారు. ఎమ్మిగనూరు పట్టణంలోని పట్టణ, రూరల్ పోలీస్ స్టేషన్‌లను సందర్శించి అక్కడి పోలీస్ సిబ్బందికి విధులలో భాగంగా వారు ఉపయోగించే స్వీయరక్షణ పరికరాలు, అధునాతన ఆయుధాల ప్రాముఖ్యత, వాటి పనితీరు గురించి అక్కడి సిబ్బందికి పరిచయం చేశారు. ఎమ్మిగనూరు సబ్ డివిజన్ డిఎస్పీ సీతారామయ్య ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా సామరస్యాన్ని పెంపోందించేందుకు, ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఎప్పుడైనా, ఏవైనా వివాస్పదమైన ఘటనలె చోటుచేసుకున్నప్పుడు వెంటనే స్పందంఇచి చర్యలు



తీసుకునేందుకు అనువుగా రాపిడ్ యాక్షన్ ఫోర్స్ దళాలు కవాతు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిఐ మధుసూధన్ రావు, రూరల్ సిఐ మోహన్ రెడ్డి, పట్టణ ఎస్ఐ మస్తాన్ వలి, రూరల్ ఎస్ఐ నిరంజన్ రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంఇఓలకు జాబ్‌చార్టు విడుదల చేసిన విద్యాశాఖ మంత్రి




**నంద్యాల విద్య, ఆగష్టు 8, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ ప్రక్షాళనకు ప్రత్యేక చర్యలు చేపట్టింది. అందులో భాగంగా ఇటీవల కాలంలో విద్యాశాఖకు ఇద్దరు ఎంఇఓలను కేటాయిస్తు వారికి కౌన్సిలింగ్ జరిపి విధులను కేటాయించారు. ఎంఇఓ-1, ఎంఇఓ-2లు పాఠశాల విద్యాశాఖలో వస్తున్నమార్పులకు అనుగుణంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటువారికి జాబ్‌చార్టుకు విద్యాశాఖ మంత్రి విడుదల చేస్తు ఉత్తర్వులు జారీచేశారు. ఇందులో భాగంగా ఎంఇఓ-1, ఎంఇఓ-2లు అడ్మిస్ట్రేషన్‌లో భాగాలు కేటాయించారు. ఎంఇఓ-1 విధులు, బాధ్యతలు 6,7 తరగతులకు సబంధించి నూతన పాఠశాలల ఏర్పాటు, టీచర్లకు సంబంధించి రేషనైలేజేషన్ చేయడం, ప్రతిపాదనలు పంపడం, జగనన్న విదా ్యకానుక, పాఠ్యపుస్తకాల పంపిణి కార్యక్రమం, ఉన్నత పాఠశాలల్లో ఆరోగ్యకార్యక్రమాలు, ఎన్‌రోల్‌మెంటు, ప్లానింగ్‌బడ్జెట్‌తో పాటు ఆర్థికపరమైన అంశాలు, యూపి, హైస్కూల్‌లోఅస్తుల వివరాల బాధ్యత, విచారణలు విజిట్‌లు, సమావేశాల ఏర్పాటు వంటి కార్యక్రమాలను చేపట్టాల్సి ఉంది. ఎంఇఓ-2లో భాగంగా ఒకటి ప్రాథమిక తరగతుల నిర్వహణ, విద్యార్థుల వివరాలు, అంగన్‌వాడీ సెంటర్ల పరిశీలన, హాస్టల్ విద్యార్థుల సంక్షేమం, విద్యార్థుల ఆరోగ్యం, ఎంపీ జనరల్‌బాడీ సమావేశాలకు హాజరు, మధ్యాహ్నభోజన పథక తనిఖీలు, 1 నుండి 5 తరగతులకు సంబంధించిన విజిట్‌లు, ఉపాధ్యాయుల సమావేశాలు, స్కూల్ కాంప్లెక్స్ కార్యక్రమాలు నిర్వహించాలని అదేశించారు. ఇరువురు ఎంఇఓలు కలిసి మండలంలో ఉన్న 100 శాతం లిటరసి సాధించాలని అదేశించారు.

## ప్రజాయుద్ధనౌక గద్దరన్నకు విప్లవ జోహార్లు

- బీడీఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ పగడాల రమేష్



ఫోటో నం. 08 ఆదోనిలీగల్ 01. నివాళులు అర్పిస్తున్న నాయకులు


ఆదోనిలీగల్, ఆగస్టు08, ప్రభాతవార్త ; ప్రజాయుద్ధ నౌక గద్దర్ అన్న మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటని బీడీఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ పగడాల రమేష్ వాపోయారు. ఈ మేరకు మంగళవారం సీపీయూఎస్ఐ పార్టీ అనుబంధ సంఘం బహుజన డెమొక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఆదోని పట్టణంలోని నారాయణ జూనియర్ కళాశాలలో గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సీపీయూ ఎస్ఐ జాతీయ కన్వీనర్ పగడాల కోదండ ఆదేశాల మేరకు బీడీఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ పగడాల రమేష్ మాట్లాడుతూ గద్దర్ అన్న తన ఆట, పాట, మాటతో తెలంగాణ ప్రజల్లో ఉత్తేజాన్ని నింపుతూ దొరల పెత్తనాలకు, దోపిడీ దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడడం జరిగిందన్నారు. ఏకే47 కంటే గద్దర్ ఆట, పాట ప్రమాదమని ప్రభుత్వాలు నిర్ణయించుకుని చంద్రబాబు ప్రభుత్వంలో 1997లో కాల్పులు జరిపితే ఒక బుల్లెట్ తన శరీరంలోనే ఉంచుకొని మరింత ఉత్సాహంతో తోటి ప్రజా ఉద్యమాల్లో ముందుండి ప్రజలను చైతన్యపరిచి తిరుగుబాటు నేర్పిన ప్రజాయుద్ధ నౌక గద్దర్ అని ఆయన సేవలను కొనియాడారు. తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొని తనదైన శైలిలో పాటలు రాస్తూ, పాడుతూ, ఆడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో క్రియాశీల పాత్ర పోషించాడన్నారు. ఆయన మరణం నేటి ఉద్యమాలకు తీరనిలోటని వాపోయారు. గద్దర్ ఆశయ సాధనకై ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీడీఎస్ఎఫ్ పట్టణ నాయకులు వెంకీ, రాజు, సంజయ్, సూరి, సాగర్, సాయి, లక్ష్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాప అదృశ్యమైనట్లు సమాచారం తెలిస్తే..

- బనగానపల్లె పోలీసులకు తెలియజేయండి

**బనగానపల్లె, ఆగస్టు8, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మీరాపురం మరియు యాగంటిపల్లె మధ్యన గల నిర్మానుష్యమైన కొండ ప్రాంతంలో ఓ విద్యార్థినికి చెందిన పుస్తకాలు, నోటుబుక్‌లు, పలక, బలపాలు మరియు జగనన్న విద్యాకానుక పేరు గల బెల్ట్ దొరికినట్లు బనగానపల్లె ఎస్ఐ పి. రామిరెడ్డి మంగళవారం తెలిపారు. తమకు అందిన సమాచారం మేరకు ఈ ప్రాంతాన్ని పరిశీలించగా స్వాతి అనే 1వ తరగతి చదువుతున్న విద్యార్థినికి చెందిన పై వస్తువులు దొరికినట్లు ఎస్ఐ తెలిపారు. ఎవరికైనా స్వాతి పేరు గల విద్యార్థిని అదృశ్యమైనట్లు సమాచారం తెలిస్తే బనగానపల్లె సీఐ 9121101123, ఎస్ఐ 9121101124 నంబర్లకు ఫోన్‌చేసి సమాచారం తెలియజేయాలని ఎస్ఐ రామిరెడ్డి కోరారు.

## ఎన్నికలకు అర్‌ఓలు ఎంపిన బాధ్యతలు స్వీకరణ-సొదరదిన్నెలో బోనీ



**కోవెలకుంట్ల, అగస్టు 8, ప్రభాతవార్త :** మండలంలో ఖాలీగా ఉన్న వార్డు మెంబర్ల ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేసి అర్‌ఓలను ఎంపిక చేయగా వారు మంగలవారము బాధ్యతుల చేపట్టారు. కోవెలకుంట్ల పట్టణంలో ని ఎన్నికకు అర్‌ఓ నరేంద్రనాథశర్మ, సొదరదిన్నెకు యంఈఓ వెంకటరామిరెడ్డి, కలుగొట్లకు అర్‌డబ్యుయస్ ఎఈ హరీస్‌కుమారు ,చిన్నకొపెర్లకు యంఈఓ 2 వెంకటసుబ్బయ్యలను నియమించగా మంగళవారము వారు బాద్యతలు స్వీకరించి ఎన్నికల పనుల్లో నిమగ్నము అయ్యారు. అయితే ఇందులో సొదరదిన్నెలోని రె ండవ వార్డుకు రహెనాబీ మద్యహ్నము 1.30నిమిషాలకు నామినేషన్ పత్రాలు అందించారని అర్‌ఓ వెంకటరామిరెడ్డి చెప్పారు. జ మిగతా రెండు చోట్ల ఎలాంటి పత్రాలు అందలేదని అర్‌ఓలు చెప్పారు